# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 3, డిసెంబర్ 2024 | 16 పేజీలు


## ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



16లో.. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

## హన్మకొండ జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు..

వరికి 500 బోనస్...

వరి పంట సాగు..146.702 లక్షల ఎకరాలు..

కోసిన పంట.. 1.09 లక్షల ఎకరాలు..

వ్యవసాయ అధికారులు 5.90 మెట్రిక్ టన్నులకు కూపన్‌ల పంపిణి..

సివిల్ సప్లై వారు కొన్నది .. 52278. 840 మెట్రిక్ టన్నుల..

మిల్లులకు పంపిణి 55547.960

4370 రైతులకు 500 బోనస్..



2 లో..

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు పక్రియా సాఫీగా జరిగేందుకు అవసరమైన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.అందులో భాగంగా ఉమ్మడి జిల్లాకు ఒక ఐ ఏ ఎస్ ను ప్రత్యేక అధికారిగా నియమించారు. ఎన్నికల్లో భాగంగా సన్న ధాన్యానికి 500 బోనస్ ప్రకటన చేసింది. హన్మకొండ జిల్లా లో వరిపంట 146.702 లక్షల ఎకరాల సాగు చేయగా ,నేటి వరకు 1.90 లక్షల ఎకరాల పంట కోసారు. వ్యవసాయ అధికారులు ఇప్పటి వరకు 5.90 మెట్రిక్ టన్నుల కు కూపన్లు పంపిణీ చేసారు.అదే మాదిరిగా సివిల్ సప్లై అదికారులు 56278.840 మెట్రిక్ టన్నుల పాడి కొన్నారు.అదేమాదిరిగా 55547.960 మెట్రిక్ టన్నుల మిల్లులకు తరలించారు.బోనస్ 500 రూపాయలు 4370 రైతులకు 21899.920 మెట్రిక్ టన్నుల కు గాను 109499600 రూపాయలు చెల్లించారు.

## సర్వీస్ రివాల్వర్ తో ఎస్సై ఆత్మహత్య

వ్యక్తి గత కారణాలతో ఆత్మహత్య చేసుకున్నారని ములుగు జిల్లా ఎస్పీ వెల్లడి.

# పది రోజుల్లో నిశ్చితార్థం... ఇంతలోనే ఆ ఎస్సై బలవన్మరణం...



2 లో..

వాజేడు, ప్రభాతవార్త: కడుపేద కుటుంబం నుండి కష్టాల కడలికి ఎదురీది కష్టపడి కొలువు సాధించిన యువకుడు అతడు...ఆ కుటుంబానికి అన్ని తానై...ఆర్థికంగా ఇంటికి పెద్దదిక్కుగా నిలుస్తాడనుకున్న కుటుంబ సభ్యుల ఆశలు నిరాశలుగానే మిగిలాయి..త నబంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునే క్రమంలో చిన్న తడబాటుకు తలవంచి ఆత్మహత్యకు పూనుకున్న ఘటనతో ఆ కుటుంబం కన్నీటి పర్యంతమవుతుంది. వాజేడు మండలంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రుద్రారపు హరీష్ కి స్థానికంగా మంచి పోలీస్ అధికారిగా గుర్తింపు ఉంది. అందరితో స్నేహపూర్వకంగా మలుగుతూ తనకంటూ ప్రత్యేకంగా ఒక గుర్తింపు తెచ్చుకున్నాడు.తను విధులు నిర్వహించిన ప్రతి చోట మంచి అధికారిగా ఉన్నతాధికారులతో ప్రశంసలు పొందాడు.

## తృణధాన్యాల ఆహారం ఆరోగ్యానికి మేలు చేస్తుంది

ప్రభాతవార్త ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి : తృణ ధాన్యాలతో కూడిన ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, మారుతున్న జీవనశైలిలో తృణ ధాన్యాల వినియోగం కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో చెల్పూర్ మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన తృణ ధాన్యాల కౌంటర్‌ను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్‌వాడి కేంద్రాల్లో తృణ ధాన్యాల వినియోగాన్ని...



16లో..

## భూటకపు ఎన్కౌంటర్‌ను ఖండించాలి..

అమరవీరుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు : అంజమ్మ

సైనిక్ క్యాంప్ లను ఎత్తి వేయాలి..

ఏజెన్సీ ప్రాంతంలో 1/70చట్టాలను గౌరవించాలి.

బూటకపు ఎన్కౌంటర్ ను ప్రజాసంఘాలు ఖండించాలి...



6లో..

# పది రోజుల్లో నిశ్చితార్థం... ఇంతలోనే ఆ ఎస్సై బలవన్మరణం...

మొదటిపేజీ తరువాయి

అటువంటి వ్యక్తి వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పూనుకున్నాడంటే అధికారులే విస్మయానికి గురవుతున్నారు. ఎస్సై రుద్రారపు హరీష్ తన సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకుని ప్రాణాలు విడిచిన విషాద ఘటన సోమవారం ఉదయం జిల్లాలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే వాజేడు పోలీస్ స్టేషన్ లో ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న రుద్రారపు హరీష్ వ్యక్తిగత కారణాలతో మండల పరిధిలోని పూసురు ముళ్లకట్ట బ్రిడ్జి సమీపంలో కల ఫెరియాడో రిసార్ట్ లోని హరీశ్ తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ప్రాణాలు విడిచాడు. ములుగు జిల్లాలో నిన్న ఉదయం జరిగిన భారీ ఎన్కౌంటర్ ఘటన నుండి ప్రజలు తేరుకోకముందే వాజేడు ఎస్ఐ ఆత్మహత్య చేసుకోవడంతో ప్రజలలో పలు రకాలుగా చర్చకు దారితీసింది. భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం, వెంకటేశ్వరపల్లి కి చెందిన హరీష్ 2020 బ్యాచ్ ఎస్సై గా ఎంపికయ్యారు. ట్రైనింగ్ అనంతరం వాజేడు పోలీస్ స్టేషన్ లో ట్రైనీ ఎస్ఐగా మొదటి సారిగా విధులు నిర్వహించాడు. తర్వాత వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహించారు. గత సంవత్సరం ఎన్నికలకు ముందు ములుగు సిసియస్ బదిలీ అయిన ఆయన మళ్ళీ జూన్ నెలలో వాజేడు పోలీస్ స్టేషన్ ఎస్సై గా నియమితులై విధులునిర్వహిస్తున్నారు. ఆదివారం రాత్రి ముళ్ళకట్ట పూసురు వద్ద వున్న ఫెరియాడో రిసార్ట్ లో రూమ్ తీసుకొని ఉన్న ఎస్సై సోమవారం ఉదయం తన సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఎస్సైగా చార్జ్ తీసుకొని ఆరు నెలలు అవుతోంది. ఎంతో కష్టపడి చదివించి తమ కుమారుడిని ఎస్సైని చేశామని తల్లి రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి తెప్పించింది. ప్రతి ఒక్కరికి సుపరిచితుడు, సౌమ్యుడు అయిన ఎస్సై రుద్రారపు హరీష్ ఆత్మహత్య చేసుకోవడంతో మండలం ఉలిక్కిపడింది. విధి నిర్వహణలో పని ఒత్తిడితోనా, లేక ఏదైనా ప్రేమా వ్యవహారం ఉందా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు చెబుతున్న సమాచారం ప్రకారం ఇటీవల పెళ్లి సంబంధాలు, పెళ్లి పెట్టుకుందామని ఆలోచన ఉందని వారు వెల్లడించారు. రిసార్టులో ఎస్ఐ సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని మృతి చెందిన సమాచారం తెలుసుకున్న జిల్లా ఎస్పీ శబరిష్ ఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. క్లూస్ టీం ద్వారా ఘటనా స్థలం నుండి ఆధారాలను సేకరించారు. ఈ ఘటనపై వాజేడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఎస్సై హరీష్ ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు పలు కోణాలలో విచారణ ప్రారంభించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ శబరీష్ మీడియాతో మాట్లాడుతూ ఎస్సై హరీష్ ఆత్మహత్య దురదృష్టకరమని వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్లు ఆయన తెలిపారు. అన్ని కోణాల్లో దర్యాప్తు నిర్వహిస్తామని తెలిపారు. ఎస్సై రుద్రారపు హరీష్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

### నిరుపేద కుటుంబంలో పుట్టి... ఎస్సైగా కొలువు కొట్టి...

నిరుపేద కుటుంబాల్లో పుట్టి ఉన్నత చదువులు ఎస్సై ఎంపికై ఆత్మహత్య చేసుకోవడం అందరిని దిగ్భ్రాంతికి గురిచేస్తుంది. బీటెక్ చదివిన హరీష్ చిన్ననప్పటి చదువులో ముందుండేవారని కష్టపడి ఉద్యోగం సంపాదించిన అయన పెళ్లి చేసుకుందామని స్వగ్రామంలో ఇంటిని కూడా నిర్మించారు. 2025 ఫిబ్రవరిలో తన వివాహానికి అందరూ హాజరు కావాలని సన్నిహితులను కోరినట్లు తెలుస్తోంది. ఇంతలోనే ఆత్మహత్య చేసికొని చనిపోవడం బాధాకరం, హరీష్ మృతితో వాజేడు, వెంకటాపురం మండలాల వ్యాప్తంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. మంచి అధికారిని కోల్పోయామని పలువురు కన్నీటి పర్యాంతం అయ్యారు.

# హన్మకొండ జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు...

మొదటిపేజీ తరువాయి

ఆలస్యంగా పంట సాగు.. శ్యాంపేట ,ఆత్మకూరు,దామెర ,పరకాల మండలాలలో ఆలస్యంగా పంట సాగు ప్రారంభం అయింది. దాంతో పూర్తి ఇంకా కొనుగోలు జరగ లేదు. డిసెంబరు మాసం చివరిలో పంట కోతకు వస్తుంది. సాఫీగా ధాన్యం కొనుగోలు.. సివిల్ సప్లై అధికారి. మహేందర్. హన్మకొండ జిల్లా లో ధాన్యం కొనుగోలు సాఫీగా జరుగుతుంది అని సివిల్ సప్లై అధికారి మహేందర్ తెలిపారు. దాదాపు 65 నుండి 70 శాతం పంట కోతకు వచ్చి రైతులు సంతోషంగా పంటను కొనుగోలు కేంద్రలకు తరలి వచ్చారు అని అన్నారు. బోనస్ తో రైతులు సంతోషంగా ఉన్నారు.. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 500 బోనస్ సన్న ధాన్యానికి ఇవ్వడం రైతులు సంతోషంగా ఉన్నారు అని వ్యవసాయ అధికారులు ఎం డి అఫ్జల్ తెలిపారు. కోసిన ప్రతి ఎకరాకు కూపన్ లు అడా జేసినట్టు తెలిపారు. వెంట వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు.

# పట్టుదలతో చదివి మంచిమార్కులు సంపాదించుకోవాలి



**గార్ల, డిసెంబర్2 ప్రభాతవార్త:** చక్కటి ప్రణాళిక ప్రకారం సమయాన్ని, గురువులను సద్వినియోగం చేసుకుంటు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి రానున్న వార్షిక పరీక్షలకు సన్నద్ధమై పరీక్షలు మంచిగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని శంషాబాద్ అంతర్జాతీయ విమానశ్రయం అసిస్టెంట్ జనరల్ మేనేజర్, మండల పరిధి కిష్టాపురం గ్రామానికి చెందిన గంగావత్ వెంకన్న విద్యార్థులకు సూచించారు. తెలివైన విద్యార్థులైనా ఆర్థిక స్థోమత లేక పరీక్షలకు సన్నద్ధం కావడానికి సరియైన మెటీరియల్ లేక మంచి మార్కులకు దూరం కాకూడదనే లక్ష్యంతో ప్రతి యేటా లాగానే ఈసంవత్సరం సోమవారం మండల పరిధి పెద్దకిష్టాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సబ్జెక్టులకు సంబందించిన మెటిరియల్, ఆల్ఇన్‌వన్ గైడులను ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయులతో కలిసి ఉచితంగా పంపిణి చేశారు. ప్రతిభకు దూరం కాకూడనే మంచి సంకల్పంతో ప్రతియేటా విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే గైడ్‌లు, మెటీరియల్‌ను అందిస్తు విద్యార్థుల ఉన్నతస్థాయిని కోరుకోవడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాద్యాయులు అన్నారు. అనంతరం దాత గంగావత్ వెంకన్నను ఉపాద్యాయులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి విద్యార్థుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.

# ప్రజాపాలనలో రోగులకు అందని ప్రభుత్వవైద్యం




**గార్ల, డిసెంబర్2 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజాపరిపాలన అని గొప్పగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు, వైద్యసిబ్బంది లేక సామాన్యులకు ప్రభుత్వ వైద్యం అందనిద్రాక్షలా మారిందని సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి అన్నారు. పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బందిని నియమించాలని, ఆసుపత్రిలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు సోమవారం స్థానిక సిహెచ్‌సి ఆసుపత్రి ఎదుట సిపిఎం ఆద్వర్యంలో రోగులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు 5కోట్లరూపాయల వ్యయంతో నిర్మించిన ఆసుపత్రిలో సరియైన వైద్యులు లేకపోవడంతో ఆనాటి నుండి సిపిఎం ఆద్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు, ఆందోళనలు, జిల్లాకలెక్టర్‌కు వినతులు, ఎమ్మెల్యేలను, మంత్రులను అడ్డుకొని ఆందోళనలు చేయగా స్పందించి వైద్యులను, సిబ్బందిని నియమించడం కొంతకాలం మండల ప్రజలకు అందుబాటులో ఉన్న వైద్యం తిరిగి డిప్యూటేషన్‌ల మీద వైద్యులు వెళ్ళిపోవడం ఏజన్సి మండలానికి మళ్ళి వైద్యం దూరమైందని ఆవేధన వ్యక్తం చేశారు. ఒకవైపు పూర్తిస్థాయిలో వైద్యులు లేకపోవడం, మరోవైపు ఆసుపత్రిలో మందులు, సూదులు లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు అనేక అవస్థలు పడుతు చేసేది ఏమిలేక ప్రవేటు ఆసుపత్రులను ఆశ్రయించి వేలరూపాయలు ఖర్చు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఆసుపత్రి విషయమై ఎన్నోమార్లు ప్రభుత్వంనకు మొరపెట్టుకున్నా ఎటువంటి స్పందన లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికైనా ఏజన్సి మండల ప్రజల గోడు ఆలకించి పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బందిని నియమించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్టి జిల్లా, మండల నాయకులు భూక్య హరినాయక్, కందునూరి ఈశ్వరలింగం, అంబటి వీరస్వామి, వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, బాటం లోకేశ్వరావు, చింతమౌనిక, కందునూరి ఉమా మహేశ్వరావు, వెంకటరెడ్డి, సంగు నాగరాజు, కందునూరి సుజాత, బి. లక్ష్మి, ఎస్. ఉమావతి, టి. నాగమణి, ఎస్. విజయ, మంగమ్మ, కార్యకర్తలు, రోగులు, తదితరులున్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**గార్ల, డిసెంబర్2 ప్రభాతవార్త:** ఇంటి పరిసరాలతో పాటు పరిసరప్రాంత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటు గ్రామపంచాయితీకి సహకరించాలని మేజర్ గ్రామపంచాయితీ కార్యదర్శి అజ్మీర కిషన్‌నాయక్ కోరారు. ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో పరిసరాల పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు. మండలంలోని అన్ని పంచాయితీలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మండల ఎంపిడిఓ మంగమ్మ ఆదేశించారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం పలువీధుల్లో పంచాయియతీ సిబ్బంది చేస్తున్న డ్రైనేజీ కాలువల పూడికతీత పారిశుద్ధ్య పనులు, చెత్తా, పిచ్చిమొక్కల తొలగింపును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మురుగు నీరు నిల్వ లేకుండా, పిచ్చిమొక్కలు తొలగింపు, డ్రైనేజి శుభ్రతలకు సిబ్బంది చేస్తున్న పనులకు గ్రామస్తులు సహకరించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

# నేడు ఇంటర్ విద్యార్థులకు ఆటల పోటీలు

**జనగామ, డిసెంబరు2 ప్రభాతవార్త :** ఈనెల 1నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా ఈనెల 3వ తేదీన జిల్లాలోని అన్ని ఇంటర్మీడియట్ కళాశాలల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సోమవారం ఒక ప్రకటనలో తెలియచేశారు.

# బీఆర్ఎస్వీ నాయకుల గురుకుల బాట కార్యక్రమం



### అరెస్టుచేసిన పోలీసులు

**దేవరుప్పుల, డిసెంబరు2 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ఆశ్రమ పాఠశాలలు స్కూల్స్‌లో జరుగుతున్న వరుస సంఘటన దృష్ట్యా రాష్ట్రపార్టీ ఆదేశాల మేరకు సోమవారం మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలను టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పందెన బోయిన మధు ఆధ్వర్యంలో పలువురు నాయకలు స్పందించి మెను ప్రకారం విద్యార్తులకు భోజనం పెడుతున్నారా లేదా, పాఠశాల పారిశుధ్య పరిశుభ్రంగా ఉందా లేదా అని పరిశీలించి విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సర్కారుహయాంలో పాఠశాలల్లో విద్యార్థులకు వసతులు కరువయ్యాయని, తక్షణమే విద్యాశాఖ వాటిపై దృష్టిపెట్టి విద్యార్థులకు నాణ్యమైన భోజనం వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం పోరాడు తుందని హెచ్చరించారు. అనంతరం సందర్శనకు వెళ్లిన నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు బానోతు నవీన్‌నాయక్, గుండెరమేష్, దాసగాని భారత్, మేడ రాం దయాకర్, విద్యార్థి నాయకులు జగన్, ఉప్పుల సామ్రాట్, భాషిపాక విజయ్, జోగు కిరణ్ పాల్గొన్నారు.



# రియల్టర్లతో ప్రాణభయం ఉంది

**-రక్షణ కల్పించాలంటూ ఎస్సీ, ఎస్టీ కమీషన్‌కు ఫిర్యాదు చేసిన బాధితుడు**



నర్సంపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి ఎర్రబెల్లి కాంతరావు అనే రియల్టర్లతో తనకు, తన కుటుంబానికి ప్రాణభయం ఉందని నర్సంపేటకు చెందిన వేల్పుల కృష్ణ అనే వ్యక్తి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్‌కు పోస్టు ద్వారా సోమవారం ఫిర్యాదు పంపాడు. ఆయన ఫిర్యాదు మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రామస్వామినాయక్, కాంతారావులు ఓంసాయి రియల్‌ఎస్టేట్ ఫర్మ్ పేరుతో పట్టణంలో వెంచర్లు చేసి ప్లాట్లు విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో నాకు 205 సర్వే నెంబర్‌లో 14 గుంటల భూమిని కబ్జా చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్‌లో కలుపుకొని విక్రయించగా గతంలో ఇట్టి విషయంపై పై అధికారులకు ఫిర్యాదు చేశానన్నారు. ఇదిలా ఉండగా నా భూమి నాకు కావాలని అధికారులకు ఫిర్యాదు చేసి సర్వే చేయించగా ఇట్టి భూమి తనదే అని తేలిందన్నారు. రామస్వామి ఇట్టి భూమిని ఆక్రమించుకొని తనను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రామస్వామి ఎన్నో అక్రమ వెంచర్లకు పాల్పడి నిరుపేదలను దోచుకున్నాడన్నారు. 14 గుంటల భూమి విషయమై రామస్వామి కాంతరావులు తమతో రాజీపడాలని ఒత్తిడి తెస్తున్నారని బిజెపి పార్టీకి చెందిన గుగులోతు లక్ష్మణ్‌నాయక్‌తో ఒత్తిడి చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. నా పేరును 2010 సంవత్సరంలో 38 గుంటల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నా తండ్రి వేల్పుల గురిజాల సారయ్య రిజిస్ట్రేషన్ చేయించాడని అందులో కొంత భూమి పోగా 14 గుంటల భూమి నాపేర ఉంటే రామస్వామి రియల్ ఎస్టేట్ పేరుతో ఆక్రమించుకోవడం సరికాదని వీరిపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేశానని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషనర్ వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని నా కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ దవఖానలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం, రవాణాసౌకర్యం, పారితోషకం, మందులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకోకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ దవఖానను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది గర్భిణీ స్త్రీల నమోదు చేసుకోవాలన్నారు. సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజ, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఆశాలు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ బాలుడి మృతి

చెన్నారావుపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాలుడు మృతిచెందిన సంఘటన మండలంలోని రామన్నకుంటతండాలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తండా గ్రామానికి చెందిన తరుణ్‌తేజ్(6) అనే బాలుడికి ఆరోగ్యం బాగు లేకపోవడంతో అతని తండ్రి గుగులోతు భాస్కర్ అమీనాబాద్‌లోని గ్రామీణ వైద్యుడి వద్దకు తీసుకువచ్చాడన్నారు. చికిత్స అనంతరం తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో ప్రధాన రహదారిపై నెక్కొండ నుండి నర్సంపేటకు వెళ్తున్న గూడ్స్ వాహనం డీకొట్టిందన్నారు. దీంతో తీవ్ర గాయాలైన బాలుడిని హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారన్నారు. చికిత్స పొందుతూనే ఆరోగ్యం విషమించి సోమవారం తెల్లవారు జామున మృతిచెందాడన్నారు. అలాగే ఈ ప్రమాదంలో గాయపడ్డ తండ్రి భాస్కర్‌కు సైతం తీవ్ర గాయాలు కాగా ప్రాణాలతో బయటపడ్డారన్నారు. కాగా వైద్యం కోసం వెళ్లే బాలుడు మృతి చెందడంతో కుటుంబంలో విషాద చాయలు అలముకున్నాయి. బాలున్ని ఎత్తుకొని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. బాలుడి తల్లి సంధ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు.

## గణితం అంటే విద్యార్థులు భయాన్ని వీడాలి

చెన్నారావుపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త

గణిత శాస్త్రం అంటే విద్యార్థులు భయాన్ని వీడి క్రమేనా పట్టు సాధించాలని ఎంఈవో బూరి సరళ అన్నారు. మండల గణిత ఫోరం అధ్యక్షులు గోపు ఇంద్ర కర్ణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో చెన్నారావుపేట హైస్కూల్ యందు మండల స్థాయిలో విద్యార్థులకు గణిత ప్రతిభ పోటీలను నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం ఎం.పాపమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులకు గణితం పట్ల పూర్తి అవగాహన కలిగి గణిత ప్రతిభా పోటీలలో పాల్గొని గణితంపై పట్టు సాధించాలని విద్యార్థులకు తెలిపారు. మానవాళి అభివృద్ధికి గణితశాస్త్ర ప్రాముఖ్యత గురించి పూర్తిగా వివరించారు. ఈ పోటీలలో ప్రథమ బి.మధుమతి జల్లి, ద్వితీయ నాగచైతన్య జల్లి, తృతీయ వి.ఆకాష్ ఉప్పపల్లి, ఆర్.స్పందన ఉప్పరపల్లి, సిహెచ్.సౌమ్య చెన్నారావుపేట గెలుపొందారు. కెజిబివి మోడల్ పాఠశాలల నుండి ప్రథమ ఎం.అనూష, ద్వితీయ ఎం.స్రవంతి, తృతీయ బహుమతి బి.కార్తిక్ గెలుపొందారు. వీరంతా ఈ నెల 11న మామునూరు క్యాంప్ హైస్కూల్ యందు నిర్వహించే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ మండల ప్రధాన కార్యదర్శి ఆంగోతు భద్రయ్య, హెచ్ఎం ఈదునూరి రవీందర్‌రెడ్డి, గణితఫోరమ్ సభ్యులు కొక్కొండ రజిని, పుల్లురి జగన్మోహన్, సతీష్‌కుమార్, రమేష్, షరీఫ్, రజిత, సిఆర్పీ సంపత్ తదితరులు పాల్గొన్నారు.




## అయ్యప్ప దేవాలయంలో దివ్యపడిపూజ పుష్పాభిషేకం

నర్సంపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త



పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో దివ్యపడిపూజ పుష్పాభిషేకం సోమవారం నిర్వహించారు. ఆలయ సేవా చారిటబుల్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాన్నదాన దాతలుగా మాలే సుజాత కనకయ్య, రవి సరిత, రాజేష్ సునీత, సంతోష్, లక్ష్మీ, నరేష్, రషీన్ సుమలత స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మహాన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. సైఫ సురేష్, ప్రధా కార్యదర్శి చింతల కమలాకర్‌రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్‌గుప్తా, మాదారపు చంద్రశేఖర్, శ్రీరాం ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

దుగ్గొండి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

మానవ మనుగడ కోసం పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఎన్‌సిడి జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీంద్రనాయక్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం కాలుష్య నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం ర్యాలీ చేసి ప్రతిజ్ఞ చేశారు. ఆయన మాట్లాడుతూ మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. కాలుష్యాన్ని నివారించాలంటే పెట్రోల్ డిజిల్ వాహనాలను తగ్గించి ఎలక్ట్రానిక్ వాహనాలను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కిరణ్‌రాజ్, విజయ్, పృథ్విరాజ్, దుర్గారాణి, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజ, స్టాఫ్‌నర్సు సబిత, జ్యోతి, రవీందర్, ఏఎన్ఎంలు సరస్వతి, కోమల, బుజ్జమ్మ, విజయ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఎంపిడివో కార్యాలయ సిబ్బంది మృతి

కురవి,డిసెంబర్2,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ ఖలీల్(48) సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న ఎంపిడివో వీరబాబు అతని నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు తక్షణ ఖర్చుల నిమిత్తం రూ.20వేలు ఆర్థికసాయం అందజేశారు.

**-అటెండర్ మృతికి పని ఒత్తిడి కారణమా..?**

మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఖలీల్ హఠాన్మరణానికి పని ఒత్తిడి కారణమని విశ్వసనీయ సమాచారం. ఇటీవల జరిగిన సమగ్ర కులగణన సర్వేలతో ఎంపిడివో కార్యాలయ సిబ్బంది తీవ్ర ఒత్తిడికి గురైయ్యారని అందులో భాగంగానే ఖలీల్ గుండెపోటుతో మరణించాడని సమాచారం.

**-ఎంపిడివో వీరబాబు వివరణ:**

అలాంటిదేమి లేదని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు విదిగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

## హమాలీల కూలీ రేట్లు పెంచాలి

నల్లబెల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీల కూలీ రేట్లు పెంచాలని మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ అనుబంధం మండల కార్యవర్గం ఆధ్వర్యంలో నల్లబెల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఈర్ల రాజు, నాయకులు, ఐలమ్మ, వనయ్య, సాగర్, రవి, బిక్షపతి, దేవరాజు, ప్రశాంత్, మధు, రవి, లింగయ్య, కుమార్, అశోక్, బాబు, అఖిల్, సునయి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బట్టు సాంబయ్యను సన్మానించిన ఆర్‌పిఐ నాయకులు

నల్లబెల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఫోరం వరంగల్ జిల్లా కార్యదర్శిగా నియమితులైన బట్టు సాంబయ్యను ఆర్‌పిఐ బొజ్జా తారకం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జన్ను సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆమరణ నిరాహార దీక్ష, వంటావార్పు, దిష్టిబొమ్మల దహనం అనేక కార్యక్రమాలు నిర్వహించి మొట్టమొదటిగా మండల జేఏసీ కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించి ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పరికి కోర్నెల్, ఎండి సర్వర్‌మియా, బొట్ల సాంబయ్య, పులి చక్రపాణి, సుదర్శన్, సమ్మయ్య, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులను సోమవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మ్యాథ్స్ ఫోరం నిర్వహించిన మండల మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టులో గురుకుల పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో పి.రామ్‌చరణ్, ద్వితీయ స్థానంలో అభినయ్, సందీప్‌లు నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితం అంటే ఎవరు బయపడవద్దన్నారు. లెక్కలను మెలుకువలు పాటించి చేయాలన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఎలాంటి వ్యాధులు ధరి చేరవు

**కాటారం పిహెచ్ సీ వైద్యాధికారిణి డాక్టర్ మంతెన మోనిక**

**మేడిపల్లిలో ఉచిత వైద్య, ఆరోగ్య శిబిరం**

*కాటారం, డిసెంబర్ 2, ప్రభాతవార్త*



కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మేడిపల్లి గ్రామంలో డాక్టర్ ఎం. మోనిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంను నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు జ్వరానికి సంబంధించిన అన్ని రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులను పంపిణీ చేశారు. గ్రామంలో పర్యటించి ఇంటింటికి తిరిగి జ్వరపరీక్షలు నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారం, ప్రతి మంగళవారము డ్రైడే చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. తాగునీటిని వేడి చేసి చల్లార్చిన పిదప వడబోసుకొని త్రాగాలని తెలియజేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఎలాంటి వ్యాధులు ధరికి చేరవని, దోమలు పుట్టకుండా, పుట్టకుండా చూసుకోవాలన్నారు. మురికి గుంటలలో నీటి నిల్వ ఉంచరాదని, నీరు నిలువ ఉన్నట్లయితే వెంటనే గుంటలను పూడ్చివేయాలని, లేకపోయి నట్లయితే మురికిగుంటలో దోమలు పుట్టి పెరుగుతాయన్నారు. తప్పకుండా అందరూ దోమతెరలు వాడాలని, జెట్ బిల్లలు వాడాలని తెలియజేశారు. ఉచిత వైద్య ఆరోగ్య శిభిరంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మోనిక, ఎంఎల్ హెచ్ పీ డాక్టర్ వందన, ఆరోగ్య విస్తరణ అధికారి తిరుపతిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, ఏఎన్ఎం కుమ్మరి రజిత, సత్తెమ్మ ఆశా కార్యకర్త ప్రజలు పాల్గొన్నారు.

## లారీ, డీసీఎం అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

*మహాముత్తారం, డిసెంబర్ 2, ప్రభాతవార్త*



శ్రీ సమ్మక్క సారక్క లారీ, డిసిఎం అసోసియేషన్ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగ ఎన్నుకున్నట్లు ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా చీకట్ల లింగయ్య, అధ్యక్షునిగా లింగమల్ల రాజు, ఉపాధ్యక్షునిగా కోర్ర సీతారాం, ప్రధాన కార్యదర్శిగా పిన్నింటి మల్లారెడ్డి, కోశాధికారిగా రంగు రాజు, జాయింట్ సెక్రటరీగా కూర శ్రీనులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపారు.

## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన అధికారులు

*కాటారం, డిసెంబర్ 2, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని పోలింగ్ స్టేషన్లను సోమవారం కాటారం ఎంపీడీవో అడ్డూరి బాబు, మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామిలు పరిశీలించారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా పోలింగ్ స్టేషన్లను తనిఖీలు చేయడమైనదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ శఫీర్ ఖాన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుంది

**తరుగు పేరుతో ఎక్కువ తూకం వేసి**

**రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవు**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*మొగుళ్లపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త*



కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం తప్పక అమలు చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో మండల పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సభ లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలనే ఉద్దేశంతో పని చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, ఇళ్ల లేని నిరుపేదలను గుర్తించి మొదటి ప్రాధాన్యతగా ఇళ్లు ఇస్తామని తెలిపారు. తాము ప్రజా సేవకులమని నియోజకవర్గ ప్రజల కష్టాలు తీర్చేందుకు 18 గంటల పాటు పని చేస్తున్నట్లు తెలిపారు. పలువురికి ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అంతకుముందు రంగాపురం, ముల్కలపల్లి, పర్లపల్లి, పెద్దకోమటిపల్లి, కొర్కిశాల, ఆకినపల్లి, మొట్లపల్లి, మెట్టుపల్లి, పిడిసిల్ల, మేదరమెట్ల గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. తరుగు పేరుతో ఎక్కువ తూకం వేసి రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవు.. వరి కొనుగోలు కేంద్రాలల్లో తరుగు పేరుతో ఎక్కువ తూకం వేసి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే అన్నారు. మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ పలువురు రైతులు ఎక్కువ తూకం వేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఎమ్మెల్యే జిల్లా అడిషనల్ కలెక్టర్, డీఎం సివిల్ సప్లై, డీసీఎస్ఓ లకు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో బస్తాకు 40.650 కేజీలు మాత్రమే తూకం వేయాలని, 42, 43 కేజీలు తూకం వేసి రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లుల యజమానులపై చర్యలు తీసుకుని, అట్టి మిల్లులని సీజ్ చేయాలని సూచించారు. అదేవిధంగా, కొనుగోలు కేంద్రాల్లోనే రశీదులు ఇవ్వాలని, ధాన్యం మిల్లులకు తరలించిన వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాలు కొనుగోలు చేసిన ధాన్యం రశీదుల ప్రకారం డబ్బులు చెల్లించాలని తరుగు పేరుతో మిల్లర్లు కోత విధిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. కార్యక్రమంలో వారి వెంట సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన అధికారులు

*కాటారం, డిసెంబర్ 2, ప్రభాతవార్త*



కాటారం గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను సోమవారం కాటారం ఎంపీడీవో అడ్డూరి బాబు, మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామిలు పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కాటారం రైతువేదికలో రైతు నేస్తం

*కాటారం, డిసెంబర్ 2, ప్రభాతవార్త*

నేడు ఉదయం 10గంటలకు కాటారం మండలకేంద్రంలోని రైతు వేదికలో రైతు నేస్తం(వీడియో కాన్ఫరెన్స్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ అధికారులు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. యాసంగి వరి నారుమడి యాజమాన్యం అంశాలపై కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున సంబంధిత రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కస్తూరిభాలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవాలు

*కాటారం, డిసెంబర్ 2, ప్రభాతవార్త*

కస్తూర్బా కాటారంలో సోమవారం ప్రజాపాలన దినోత్సవాలను పురస్కరించుకుని ఎంపీడీఓ అడ్డురి బాబు, మండల విద్యాధికారిని ఇంజపల్లి శ్రీదేవిలు ఆటల పోటీలను ప్రారంభించారు. కబడ్డీ, ఖోఖో ఆటలు ఆడించడం జరిగిందని ప్రిన్సిపాల్ చల్ల సునీత తెలిపారు. కార్యక్రమంలో వారితో పాటు పిఇటి రాజేశ్వరి, విజయ, సరిత, అరుణ, నళిని, శ్రీలత, లక్ష్మి, శిరీష, సుజాత, మణిమాల, రాజమణి, స్వప్న, రాజమణి, కవిత మరియు విద్యార్థినీలు పాల్గొన్నారు.



## గోదావరిలో మహిళా మృతదేహం లభ్యం

*కాళేశ్వరం, డిసెంబర్ 2, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గోదావరి నదిలో టేకుమట్ల మండలం సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన బొడ్డు సమ్మక్క(50) అనే మహిళ మృతదేహం లభ్యమైంది. మృతురాలు సమ్మక్క కొడుకు గత సంవత్సరం క్రితం మణించడంతో అప్పటి నుండి ఆరోగ్యం బాగాలేక మానసికంగా ఇబ్బంది పడుతూ గత నెల 27న ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లినట్లు తెలిపారు. కాగా సోమవారం గోదావరి నదిలో చనిపోయి ఉబ్బిన స్థితిలో కనిపించడంతో వారి కుటుంబ సభ్యులకు తెలిపారు. కాగా కుటుంబ సభ్యులు వచ్చి చూసి మృతదేహన్ని గుర్తించినట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాళేశ్వరం ఎస్సై చక్రపాణి తెలిపారు.

## సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి చంద్రన్న వర్గంలో చేరిక

*బయ్యారం,డిసెంబర్2,ప్రభాతవార్త:*



సీపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి మాజీ నాయకులు భూక్య లక్ష్మణ్ సోమవారం సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి చంద్రన్నవర్గం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె మధార్ మాట్లాడుతూ భూక్య లక్ష్మణ్ పార్టీలో గతంలో పూర్తికాలం కార్యకర్తగా, రైతుకూలీ సంఘం మండల కార్యదర్శిగా పనిచేశారన్నారు. ఇటీవల అనివార్య కారణాల వల్ల పార్టీకి దూరంగా ఉన్నాడని తిరిగి మరల పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సనప కోమ్మయ్య, ఎస్.కె బాబన్న, ఉపేందర్, భాస్కర్‌రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కండ్లమహేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

*చిన్నగూడూరు,డిసెంబర్2,ప్రభాతవార్త:*

కండ్ల మహేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం వారం రోజులు జరుగనున్న నేపథ్యంలో మొదటిరోజు సోమవారం గీత కార్మిక కుటుంబాలు మండలకేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఇంటింటా శివమాల ధరించారు.

## పోలీసులు నిబద్ధతతో పనిచేయాలి.

.శాయంపేట ,డిసెంబర్ 2 ,ప్రభాతవార్త,

సమాజంలో పోలీసుల పాత్ర కీలకమైనదని చిన్న చిన్న సమస్యల పరిష్కారం నుండి ప్రకృతి వైపరీత్యాల వరకు పోలీసులు పని చేయాల్సి ఉంటుందని స్థానిక ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ అన్నారు. శాయంపేట పోలీస్ స్టేషన్ లో కొత్తగా విధుల్లో చేరిన పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీసుశాఖ ప్రతిష్ట పెంపొందిస్తూనే ప్రజలతో మమేకమై మెరుగైన సేవలు అందించాలని పారదర్శకత, నిజాయితీ, క్రమశిక్షణతో మెలగాలని యూనిఫాం ధరించిన ప్రతీ పోలీసు హుందాగా, అంకితభావంతో పని చేస్తూ ఇటు ప్రజలకు,అటు పోలీసు వ్యవస్థకు మంచి పేరు తీసుకురావాలి అన్నారు.వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజలకు సత్వర



న్యాయం జరిగేటట్లు చూడాలని మనమీద ప్రజలకు ఎన్నో ఆశలు ఉంటాయని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ లో కొత్తగా విధుల్లో చేరిన వనం శివప్రసాద్ ,బండారి క్రాంతి కుమార్, కొలుపుల శ్రీశైలం, కడునూరి రాజు, చిలుమల్ల నవీన్, ఆసియా బేగం, సిలువేరు లులీన, దేవులపల్లి స్రవంతి, కీసరి అమూల్య తో పాటు నెలరోజులపాటు ట్రెనింగ్ కోసం డబ్లు ఎస్ఐ మనీషా రిపోర్ట్ చేసినట్లు వెల్లడించారు.




## యూనివర్శిటీ పీజీ కళాశాలలో ఉచిత వైద్యశిబిరం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 2 ప్రభాతవార్త :



యూనివర్శిటీ పీజీ కళాశాలలో ఉచిత వైద్యశిబిరం కేయూ పీజీ కళాశాల సుబేదారిలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, స్టూడెంట్ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో మెడికవర్ ఆస్పత్రి సిబ్బంది సహకారంతో ఉచిత వైద్య శిబిరంను సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.వరలక్ష్మీ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో పౌష్టికాహారం తీసుకుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవడం ఎంతైనా అవసరం అని అందుకు ప్రతీరోజు వ్యాయామం చేయడం ఆరోగ్యానికి చాలా ముఖ్యం అన్నారు. కార్యక్రమంలో కేయూ స్టూడెంట్ వెల్ఫేర్ సెంటర్ డైరెక్టర్ డా.బైరి నిరంజన్, డా.ఓ రవీందర్, డా.రాజు, డా.మల్లేష్, డా.వీరేందర్, డా.నవీన్, డా.నరేందర్, డా.రవీందర్, డా.రమాదేవి, డా.సరిత, రజిత, అధ్యాపకేతర బృందంతోపాటు 215మంది కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వరంగల్ రీజియన్ కి విచ్చేసిన ఆర్టీసీ కరీంనగర్ జోన్

## ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ కుష్రోశ ఖాన్ గారు ఘన స్వాగతం పలికిన వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను అధికారులు

డిసెంబర్ 2, ప్రభాతవార్త బాలసముద్రం :

పదోన్నతిపై నూతనంగా కరీంనగర్ జోన్కు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా వచ్చిన శ్రీ కుష్రోశ ఖాన్ గారు సోమవారం మధ్యాహ్నం వరంగల్ రీజియన్ కి విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ రీజినల్ మేనేజర్ శ్రీ డి విజయభాను గారు, వరంగల్ రీజినల్ కార్యాలయ సిబ్బంది వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీ కుష్రోశ ఖాన్ గారు వరంగల్ రీజియన్ లోని ఆర్టీసీ అధికారులు అందరితో సమీక్ష సమావేశం నిర్వహించి రీజియన్ లోని అన్ని విభాగాల పనితీరుని సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ రీజియన్ అత్యధిక ఆదాయం సంపాదిస్తూ జోన్లో అగ్రగామిగా ఉండాలని, ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించాలని సూచించారు.వరంగల్ టు డిపోలో వనభోజనాలుముఖ్యఅతిథిగా హాజరైన ఈడి కుష్రోశ ఖాన్స్వాగతం పలికిన డిపో మేనేజర్ శ్రీమతి జ్యోత్స్న ఆర్టీసీ అధికారులు వరంగల్ 2 డిపోలో డిపో మేనేజర్ శ్రీమతి జ్యోత్స్న ఆధ్వర్యంలో నిర్వహించిన వనభోజనాలు కార్యక్రమానికి ఈడి కుష్రోశ ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరై డిపోలోని ఉద్యోగులందరితో సంభాషించడం జరిగింది. వనభోజనాలు కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న



డిపో సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు ఈడీ గారి చేతుల మీదగా బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజినల్ మేనేజర్ శ్రీ డి. విజయభాను గారు, డిప్యూటీ రీజినల్ మేనేజర్(ట) శ్రీ కేశరాజు భానుకిరణ్ గారు, డిప్యూటీ రీజినల్ మేనేజర్(ఎం ) శ్రీ జీ. మాధవరావు గారు, ఈ ఈ భాస్కర్ గారు, ఏవో శ్రీ రవీందర్ గారు, పి ఓ శ్రీమతి అర్పిత గారు, వరంగల్ టు డిపో మేనేజర్ జ్యోత్స్న గారు, మరియు వరంగల్ రీజియన్ లోని వరంగల్ 1 డిపో మేనేజర్ శ్రీ వంగల మోహన్ రావు, పరకాల డిపో మేనేజర్ రవిచంద్ర, హనుమకొండ డిపో మేనేజర్ శ్రీ ధరమ్ సింగ్, హనుమకొండ ఆర్టిసి డిస్పెన్సరీ డాక్టర్లు కీర్తి, మన్మోహన్, వరంగల్ 2 డిపో అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న, ఎం ఎఫ్ అమల గారు లు, వరంగల్ 2 డిపో సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు పండుగలో కౌలు రైతుల మాటేమిటి

### -అఖిల భాతర రైతు సంయుక్త సభ వరంగల్ జిల్లా కన్వీనర్ వల్లందాస్ కుమార్

పర్వతగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



రైతు పండుగలో కౌలు రైతుల మాటేమిటి అని అఖిల భాతర రైతు సంయుక్త సభ వరంగల్ జిల్లా కన్వీనర్ వల్లందాస్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత సంవత్సరం క్రితం పిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కౌలు రైతులను గుర్తించి వారికి అన్ని ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని రాతపూర్వకమైన హామీ ఇచ్చారన్నారు.ఆరు గ్యారంటీలో కూడా కౌలు రైతులను జోడించిన కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులను తక్షణమే న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన కౌలు రైతులకు కూడా రైతు భరోసా ద్వారా ఎకరానికి 12వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ కౌలు రైతులకు హామీ ఇవ్వడంతో కౌలు రైతులందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని ఆయన గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతు పండుగ పేరుతో కౌలు రైతులను విస్మరించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులను కౌలు రైతుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే రైతులకు పంట పెట్టుబడి కోసం రైతు భరోసా పథకం ద్వారా బ్యాంక్ అకౌంట్లో డబ్బులు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రశ్నించే శక్తులను అణిచివేస్తున్న కాంగ్రెస్

డిసెంబర్ 2, ప్రభాతవార్త బాలసముద్రం

:భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామా రావు గారి పిలుపు మేరకు సోమవారం రోజున గురుకుల బాట చేపట్టిన బీఆర్ఎస్వీ విద్యార్థులను అరెస్ట్ చేసి సుబేదారి పోలీస్ స్టేషన్కు తరలించగా... మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గారు విద్యార్థులతో ఫోన్ లో మాట్లాడించారు. అనంతరం ఏసీపీతో మాట్లాడి, విద్యార్థులను పోలీస్ స్టేషన్ నుంచి విడిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకులాల్లో గత ఏడాది కాలంలో పదుల సంఖ్యలో విద్యార్థులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు విద్యార్థులకు నాణ్యమైన చదువును అందించేందుకు గురుకులాలను ఏర్పాటు చేశారని, కానీ నేడు గురుకులాల్లో ఆహారం నాణ్యత లోపిస్తోందని అన్నారు. కనీస వసతులు కరువై విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. విద్యార్థుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ, బీఆర్ఎస్వీ పోరాడుతుంటే అరెస్టులు చేయడం అక్రమమని అన్నారు. గురుకులాల్లో వెంటనే సౌకర్యాలు మెరుగుపర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా అరెస్ట్ అయిన వారిని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీ నారాయణ, నాయకులు జానకీ రాములు పరామర్శించారు. అరెస్ట్ అయిన వారిలో విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, మధుకర్, టోనీ, పావణి, రాజేష్, దీప్తి, నగేష్, తదితరులు ఉన్నారు.



## కరాటే పోటీలో ప్రతిభను చాటిన మేధా కాన్సెప్ట్ స్కూల విద్యార్థుల్

డిసెంబర్ 2, ప్రభాతవార్త



బాలసముద్రం :హన్మకొండ చౌరస్తా లోని జక్రియా ఫంక్షన్ హాల్ లో ఈ నెల 1న బిఎంఆర్ కరాటే దూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీలో కాజీపేటకు చెందిన మేధా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు పథకాలతో పాటు ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించి ప్రతిభను చాటారు. 2వ జాతీయ స్థాయి లెవెల్ ఓపెన్ కరాటే కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్ 2024 పోటీలో స్కూల్ నుంచి 16 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో 7గురు బంగారు పథకాలు, ముగ్గురు సిల్వర్, 6 గురు బ్రాంజ్ పథకాలు సాధించారు. పథకాలతో పాటు ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా. వి. మధుకర్ రెడ్డి అభినందించారు.

## డిసెంబర్ 2న పొల్యూషన్ డే సందర్భంగా మేధా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థుల ర్యాలీ

ప్రభాతవార్త సుబేదారి:

ఎన్జీవోస్ కాలనీ కాజీపేట్ రహమత్ నగర్ లోని మేధా కాన్సెప్ట్ హైస్కూల్ విద్యార్థులు డిసెంబర్ 2 జాతీయ కాలుష్య నివారణ రోజు సందర్భంగా సోమవారం ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు కాలుష్యం వలన జరిగే నష్టాలను కాలుష్య నివారణకు తీసుకోవాల్సిన చర్యలను ప్లకార్డులతో ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేశారు ఈ కార్యక్రమం వలన విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటారని స్కూల్ చైర్మన్ డాక్టర్. వి. మధుకర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటుగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి రైతులు పాలాభిషేకం

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 2

గౌరవ స్థానిక శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు, గ్రామ రైతులువరి వేస్తే ఉరి అని చెప్పి ఆనాటి ముఖ్యమంత్రి, గారి నిరంకుశత్వానికి చరమగీతం పాడి, యావత్ తెలంగాణ రైతన్నలకు ఇచ్చిన మాట ప్రకారం ఒక క్వింటాకు 500 బోనస్ ఇస్తానని, చెప్పి మాట తప్పకుండా రైతన్న కన్నుల్లో ఆనందం చూడదానికి ధాన్యం కొనుగోలు చేసిన ఒకటి రెండు రోజుల్లోనే ,రైతు ఖాతాల్లో బోనస్ జమ చేయడం జరుగుతుంది.ఇచ్చిన మాట తప్పని సీఎం రేవంత్ రెడ్డి గారికి తిరుమలాయపల్లి గ్రామ రైతులందరూ కలిసి పాలాభిషేకం చేశారు.... ఈ కార్యక్రమంలో గ్రామంలోని మండల నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు, గ్రామ రైతులు, యూత్ నాయకులు పాల్గొన్నారు

# భూటకపు ఎన్కౌంటర్ ను ఖండించాలి

**అమరవీరుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు..అంజమ్మ**
**సైనిక్ క్యాంప్ లను ఎత్తి వేయాలి**
**ఏజెన్సీ ప్రాంతంలో 1/70చట్టాలను గౌరవించాలి**
**బూటకపు ఎన్కౌంటర్ ను ప్రజాసంఘాలు ఖండించాలి**





**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,** ములుగు జిల్లాలో నిన్న జరిగిన ఎదురుకాల్పులలో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన సంఘటన పాఠకులకు విధితమే.మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం ఏటూరునాగారం ఏరియా సామాజిక వైద్యశాలకు తరలించారు.భారీ భద్రత, పోలీసుల బందోబస్తు మధ్య మృతదేహాలను మార్చురిలో పెట్టారు.మృత దేహాలను చూడడానికి వారి బంధువులు ఏటూరునాగారం ఏరియా ఆసుపత్రికి చేరుకున్నారు. ఎదురు కాల్పులలో మృతి చెంది నమృతుడు మల్లయ్య అలియాస్ మధు భార్య మీనా మాట్లాడుతూ..ఇది భూటకపు ఎన్కౌంటర్ అని చిత్ర హింసలు పెట్టి చంపారని విష ప్రయోగం జరిగిందని ఆమె ఆరోపించారు.అమరుల బంధు మిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బొప్పాడి అంజమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం భూటకపు ఎన్కౌంటర్ లను ప్రోత్సహిస్తుందని ఆమె అన్నారు.హై కోర్టులో పిటిషన్ వేయడం జరిగిందని గాంధీ హాస్పిటల్ లో ఉండే సీనియర్ ఫోర్సిక్ డాక్టర్ లతో, బంధువుల సమక్షంలో పోస్ట్ మార్టం నిర్వహించాలని ఆమె అన్నారు.మృత దేహాలను కుళ్లిపోకుండా పురుగులు పట్టకుండా జాగ్రత్తలు చేపట్టి ఫోరేనిక్స్ నిపుణులతో పోస్ట్ మార్టం నిర్వహించాలని ఆమె అన్నారు.ప్రజా స్వామ్య ప్రభుత్వంలో ఎందుకు చిత్ర హింసలు పెట్టి చంపుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రశ్నించారు.సైనిక క్యాంపులను ఎత్తి వేయాలని అన్నారు.1/70 యాక్ట్, ఏజెన్సీ ప్రాంతాల చట్టాన్ని గౌరవించాలని, ప్రజా సంఘాలు అందరూ కూడా భూటకపు ఎన్కౌంటర్ లను ఖండించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మృతి చెందిన మావోయిస్టుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చేందుకే సిసిఐ కొనుగోళ్లు

**ఎప్పటికప్పుడు జిన్నింగ్ మిల్లులపై పర్యవేక్షణ**
**నిబంధనల మేరకు పత్తిని కేంద్రాలకు తీసుకురావాలి**
**పత్తి క్వింటాలుకు రూ.7521 నుండి రూ.7421 వరకు**
**పత్తి రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు**
**పత్తి రైతులు సిసిఐలను సద్వినియోగం చేసుకోవాలి**
**ములుగు వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ ఆర్. శ్రీదేవి**



**ములుగు, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** పత్తి రైతులను ఆదుకునేందుకే ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తిని కొనుగోలు చేస్తుందని ములుగు మార్కెట్ సెక్రటరీ ఆర్.శ్రీదేవి అన్నారు. కాటన్ జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు చేసి పత్తికి సరైన ధర వచ్చేందుకు ఆమె ఎప్పటికప్పుడు జిన్నింగ్ మిల్లులను తనిఖీలు చేస్తున్నారు. అందులో భాగంగానే ములుగు జిల్లా జాకారం సమీపంలోని లక్ష్మీగణపతి, రాజరాజేశ్వరి కాటన్ జిన్నింగ్ మిల్లులను ఆమె పర్యవేక్షించారు. ఆమె మాట్లాడుతూ రైతులు నిబంధనల మేరకు తీసుకువచ్చే కాటన్‌ను కొనుగోలు చేసి వారికి గిట్టుబాటు ధర అందజేయాలని, రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయవద్దని తెలిపారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన మూడు కాటన్ జిన్నింగ్ మిల్లులైన రాజరాజేశ్వరి, లక్ష్మీగణపతి కాటన్ జిన్నింగ్ మిల్లు, శ్రీసాయి లక్ష్మీ నర్సింహా కాటన్ జిన్నింగ్ మిల్లుల్లో రైతులు పండించిన పత్తిని అమ్ముకోవచ్చునని ఆమె సూచించారు. పత్తి పండించే రైతులు మధ్య దళారులను ఆశ్రయించకుండా సిసిఐ ద్వారా కొనుగోలు చేసే జిన్నింగ్ మిల్లుల్లో కనీస మద్ధతు ధరకు అమ్ముకోవచ్చునని తెలిపారు. పత్తి క్వింటాలుకు కనిష్టంగా రూ. 7521 నుండి గరిష్టంగా రూ. 7421 వరకు ప్రభుత్వం చెల్లిస్తుందని ఆమె సూచించారు. తేమ శాతం 8 శాతం అంతకన్న తక్కువ ఉండాలని, లేని ఎడల 1 శాతం తేమ పెరిగితే మద్ధతు ధర 1 శాతం రేటు ధర తగ్గుతుందని, తేమ శాతం 12 కంటే ఎక్కువ ఉంటే సిసిఐ ఆ పత్తిని కొనుగోలు చేయదని అన్నారు. నాణ్యత లేని, రంగు మారిన పత్తిని, వర్షానికి తడిసిన పత్తిని సిసిఐ కొనదని కార్యదర్శి శ్రీదేవి తెలిపారు. రైతులు తమ పత్తిని లూజు రూపంలో మాత్రమే తీసుకురావాలని, పత్తి రైతులందరూ సంబంధిత ఏపీఎంసి లలో ఆన్‌లైన్ ఆధార్ ప్రమాణీకరణ ద్వారా తమకు తాము నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ ప్రమాణీకరణ మరియు రిజిస్ట్రేషన్ పూర్తి చేయబడిన పత్తి రైతుల వద్ద మాత్రమే సిసిఐ పత్తిని కొనుగోలు చేస్తుందని ఆమె వివరించారు. పత్తి రైతులకు సిసిఐ చెల్లింపులు నేరుగా ఏబీపీఎస్ లేదా పిఎఫ్ఎంఎస్ ద్వారా వారి ఆధార్ లింక్ చేయబడిన బ్యాంకు ఖాతాల్లోకి మాత్రమే జమ చేస్తుందని, ఇది ఆన్‌లైన్ ఇ పేమెంట్ సిస్టమ్ లని మార్కెట్ సెక్రటరీ శ్రీదేవి తెలిపారు.

## ప్రజాపాలన విజయోత్సవాలపై సారధి కళాకారుల ఆరు గ్యారంటీలపై కళా ప్రదర్శనలు

**ములుగు, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాల ప్రజల్లో చైతన్యం కల్పించడానికి ఈనెల 19వ తేదీ నుండి డిసెంబర్ 9 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ములుగు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారధి ఎండి రహీముద్దీన్ కళా బృందం సోమవారం వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి, నంది పాడు, లింగాపూర్, గ్రామాలలో ఆరు గ్యారంటీల పథకాలను వివరిస్తూ కళాయాత్ర నిర్వహించారు.ఒక్కొక్క పథకాన్ని వివరిస్తూ ఆటపాటలతో చైతన్యం కల్పించారు. ప్రజలు మూఢ నమ్మకాలను నమ్మొద్దని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని పాటల ద్వారా వివరించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి సద్విని పరుచుకోవాలి అనే ఉద్దేశంతో ప్రజాపాలన విజయోత్సవాల కళాజాత నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్ రేలా విజయ్,బొడ కిషన్, అమ్మ పాట తిరుపతి ,గోల్కొండ నరేష్, శ్రీలత, శోభ, పాల్గొన్నారు.



## రాష్ట్రవ్యాప్తంగా నర్సింగ్ పారామెడికల్ కాలేజీలను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

*ములుగు, డిసెంబర్ 2, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు లో భాగంగా ఈ రోజు ఆరోగ్య దినోత్సవం కార్యక్రమం ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డి,హైదరాబాద్ నుండి వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా నర్సింగ్, పారామెడికల్ కాలేజీలు, ప్రారంభిస్తున్నారు.జిల్లా కేంద్రం లోని మెడికల్ కాలేజీ లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ..మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ మోహన్ లాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాలరావు, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ కే సుధా, వైస్ ప్రిన్సిపల్ రాజమని, వైద్య, నర్సింగ్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ప్రజావాణి దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి.**



**ములుగు, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. అధికారులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రజావాణి కార్య క్రమంలో భాగంగా ప్రజల నుండి అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి., ఆర్డీఓ వెంకటేష్ తో కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజా దర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ శాఖ 19 పెన్షన్లు 1 ఇందిరమ్మ ఇండ్లు 5 ఉద్యోగ ఉపాధి కొరకు 6 ఇతర శాఖలకు సంబంధించినవి 23 మొత్తం 54 దరఖాస్తు లను జిల్లా అదనపు కలెక్టర్ స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు సమావేశ మందిరంలోనే అందించారు.ఈ కార్యక్రమంలో డి పి ఓ దేవ్ రాజ్, సి పి ఓ ప్రకాష్, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, ఈ ఈ పంచాయితి రాజ్ అజయ్ కుమార్, డి ఎ ఓ తేజోవతి, డి డబ్లుఓ ఇంచార్జి శిరీష, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు పిల్లలపై పూర్తి హక్కులు ఉంటాయి

**ములుగు, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** జిల్లా బాలల పరిరక్షణ వారి ఆధ్వర్యంలో ఈ రోజున మల్లంపల్లిలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాలలో మెడికల్ ఆఫీసర్స్ కు, జిల్లాలోని యోగా టీచర్లకు ఏఎన్ఎమ్స్, మరియు ఆశా వర్కర్లకు, ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించ బడింది. జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి సోషల్ వర్కర్ జ్యోతి, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ విక్రమ్ అండ్ పంచాయతీ సెక్రెటరీ పోలు రాజు హాజరయ్యారు. జ్యోతి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో దత్తతపై అవగాహన కల్పించబడింది. ముఖ్యంగా సమాజం లో ఎంతో మంది వివాహం జరిగి చాలా సంవత్సరాలైనా కూడా సంతానం లేకుండా బాధ పడుతున్నారని, కావున చట్ట బద్ధమైన ప్రక్రియ ద్వారానే దత్తత తీసుకోవాలని లేనిచో జైలు శిక్ష మరియు జరిమానా ఉంటాయని తెలిపారు. రక్తబ్సంబంధీకుల పిల్లాలనుబెవరైనా దత్తత తీసుకోవాలనుకుంటే తప్పకుండా రిలేటిక్ అడాప్షన్ ప్రక్రియ ద్వారా మాత్రమే దత్తత తీసుకోవాలని అప్పుడే దత్తత తీసుకున్న తల్లి తండ్రులకు మరియు ఆ బిడ్డకు చట్టపరమైన హక్కులు వర్తిస్తాయని అన్నారు. దత్తత ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలు వివరిస్తూ మార్గదర్శకాలు అందించబడినవి.డైలీ హెల్ప్ లైన్ సూపర్వైజర్ విక్రమ్ మాట్లాడుతూ , బాల్యవివాహాలు చేయడం వల్ల పిల్లల జీవనానికి కలిగే అనర్థాల గురించి చర్చించబడింది. బాల్యవివాహాల నివారణ కోసం అందరూ కలిసి చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ప్రజల్లో చైతన్యాన్ని కలిగించి పిల్లల హక్కులను రక్షించే దిశగా పునరుద్ధరణ చర్యలకు నాంధ్ణి పలికింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. ఆయుర్వేద డాక్టర్ గారు,మరియు ఏఎన్ఎం,ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రంతో రైతాంగం లబ్ది పొందాలి

**దళారులకు ధాన్యం అమ్మినట్లయితే రైతులకు నష్టాలే**
**రైతులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలతోనే మేలు**
**పోచమ్మకు మొక్కులు సమర్పించిన నిర్వాహకుల ఆనందం**
**గ్రామంలో రైతులు ఈ కేంద్రానికే సహాయ సహకారాలు అందించాలి**
**ఈ కేంద్రం ద్వారానే విక్రయదారుల సేవలుంటాయి**



**తాడ్వాయి, డిసెంబర్ 03, ప్రభాతవార్త:** రైతులకు కోసం సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల తోనే రైతులు లబ్ది పొందాలి. సహకార సంఘం చైర్మన్ ఆదేశాల మేరకు జిల్లా అధికారుల సూచనలతో మండలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని కాటాపురంకు సహకారం సంఘం కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేసింది. ఈ కేంద్రాన్ని నిర్వాహకులు మేడిశెట్టి ఆనందం అందరి సహకారంతో సోమవారం ప్రారంభించారు. నూతనంగా ప్రారంభిస్తున్నందున రైతుల అందరి కోరిక మేరకు పక్కనేగల పోచమ్మ దేవతకు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. అనంతరం గ్రామాల్లోని రైతులందరూ కొనుగోలు కేంద్రం దగ్గర సుమారు 50 మంది పైగా రైతులు కొబ్బరికాయలు కొట్టి కేందాన్ని ఓపినింగ్ చేశారు.

**రైతుల సహకారం తప్పకుండా ఉంటుంది :**

కొనుగోలు కేంద్రానికి రైతుల సహకారం తప్పకుండా ఉంటుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు. చింతలగుంపు, బెస్తగుంపు, ఐలాపురం, ఎస్సీ కాలని, చర్చివాడ, గంగారం, దామరవాయి, భూపతిపురం, పంబాపురం, గ్రామాల నుండి కూడా ప్రతి ఏడాది ధాన్యాన్ని కేంద్రానికే తరలింవారు. ఈ సారి కూడా ధాన్యాన్ని ఈ కేంద్రానికే తరలిస్తామని రైతులు అంటున్నారు. మేడిశెట్టి ఆనందం, జయమ్మ అంటే అందరినోట్లో నాలికవలె మెదిలే కుటుంబం అయినందున రైతులంతా సహకరిస్తామని అన్నారు.

**పెద్ద మొత్తంలో రైతులు రావడం ఎంతో గొప్ప :**

గ్రామంలోనే కాకుండా అన్ని గ్రామ పంచాయతీలలో కాటాపూర్ -1 ధాన్యం కేంద్రం పేరు గాంచింది. ప్రాంరంభోత్సవానికి రైతులంతా పెద్ద మొత్తంలో హాజరైనారు. గడిచిన ఐదేళ్ల కాలంగా ధాన్యాన్ని రైతులు ఈ కేంద్రాలకే తరలించేవారు. ఇప్పుడు కూడా ఈ కేంద్రాలకే విక్రయిస్తామని చెప్పారు. సహకార సంఘం రైతులకు ఎళ్లవేళలా సేవలందిస్తుంది. వ్యవసాయ అభివృద్ధి కాంవాల్సిన ఎ రువులను అందుబాటులో ఉంచుతుంది. ఈ కార్యక్రమంలో పులి చిన్న నర్సయ్య, పెద్ద నర్సయ్య, తోట సత్యం, ముట్టెని లక్ష్మయ్య, గానుగ నర్సింగరావు, మేడిశెట్టి నర్సింహయ్య, మర్రి నరేష్, రంగు సదయ్య, కోడి సతీష్, గండు సదయ్య, రామెల్ల పెద్ద లాలయ్య, పులి రవి, మైపతి శ్రీను, గడ్డం సత్యం, తిరువాయిముడి సతీష్, కంచరి రాజు, కృష్ణాచారి, తోట శోభన్, ఖాదర్ హుస్సేన్, రెహమాన్, తురక వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆ మూడు హైస్కూళ్ల విద్యార్థులు ప్రతిభలో విజేతలు

**ప్రతిభా పోటీల్లో విద్యార్థులు టాపర్‌లు**
**కస్తూర్భా హైస్కూల్లో ఎంపివో ఘన సన్మానం**
**ఇందిరా నగరం, మేడారం, కస్తూర్భా హైస్కూళ్లకు కీర్తి ప్రతిష్టలు**
**మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు**



**తాడ్వాయి, డిసెంబర్ 03, ప్రభాతవార్త:** ఆమూడు హైస్కూళ్లలో చదువుతున్న విద్యార్థులు విద్యతో పాటు ప్రతిభా పోటీల్లో విజతేలుగా నిలిచారు. మండలం పరిధిలోని ఇందిరానగరం పాఠశాలకు చెందిన విద్యార్ది కస్తూర్భాకు చెందిన బాలిక, మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన బాలిక రెండు రోజుల క్రితం నిర్వహించిన జనరల్ నాలెడ్జ్ పోటీల్లో గెలుపొందారు. మండల టాపర్‌లుగా నిలిచారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఈ మూడు పాఠశాలలకు చెందిన విద్యార్థులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపివో శ్రీధర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఎదిగినప్పుడే ఈ పోటీల్లోనైనా రాణిస్తారని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ పథకాలపై అవగాహణ కల్పించారు. ప్రజా పాలన కార్యక్రమంలో ప్రతి పాఠశాల నుండి ఒకరి వంతున విద్యార్థులను సన్మానించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే ప్రతిఫలం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కేశవరావు, కస్తూర్భా ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, స్వామి తదితరులు పాల్గొన్నారు. మట్టిలో మాణిక్యాలుగా ఎదగడంతో వీరు దిట్టగా రాణిస్తున్నారు.

## ముగిసిన ములుగు జిల్లా కబడ్డీ స్త్రీ మరియు పురుషుల ఎంపికలు



**ములుగు, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** ములుగు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించినటువంటి జిల్లా అసోసియేషన్ స్త్రీ మరియు పురుషుల సెలక్షన్స్ భూక్య రవీందర్, కబడ్డీ జిల్లా అధ్యక్షులు, పోలేపాక జనార్ధన్ జిల్లా కబడ్డీ జనరల్ సెక్రెటరీ అధ్యక్షతన జరపగా దీనికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా గ్రంధాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ ఎంపికలను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాకు ఎంపికైనటువంటి స్త్రీల జట్టు తేదీ 7 డిసెంబర్ నుండి 10 డిసెంబర్ వరకు జరగబోయే 71వ రాష్ట్రస్థాయి స్త్రీ ల టోర్నమెంట్ కం సెలక్షన్స్ హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పాల్గొంటారని క్రీడల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేయుటకు ముందు వరసలో ఉంటుందని వివరిస్తూ క్రీడాకారులను ప్రోత్సహించారు సమావేశంలో భాగంగా నియోజకవర్గ అభ్యర్థి మారం సుమన్ రెడ్డి, ములుగు మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్, యూత్ కాంగ్రెస్ ములుగు జిల్లా జనరల్ సెక్రెటరీ రేవంత్ యాదవ్, సాధన సమితి ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి , ములుగు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కీ , ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అభ్యర్థి అరుణ్ లాల్ , జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చింత కృష్ణ గారు, జిల్లా జాయింట్ సెక్రెటరీ కట్టెకోళ్ల వెంకటేష్, గారు కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు, మరియు పిఈటి, పీడీలు పాల్గొనడం జరిగింది.

## పత్తిపల్లి గ్రామంలో అక్రమ పట్టాను రద్దు చేయాలి

**సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి అంజాద్ పాషా డిమాండ్.**



**ములుగు, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** మండలంలోని 100 42 సర్వే నంబర్లు గత 45 సంవత్సరముల నుండి గిరిజన ఇతర పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు డబుల్ బెడ్ రూమ్ నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. ఇట్టి ప్రభుత్వ భూమిని హాట్కర్ కిరణ్ అనే అతను అక్రమంగా పట్టా చేసుకొని రైతు భరోసా రైతు భీమాను వర్తింప చేసుకుంటున్నారు. కనుక పేదలు నివాసం ఉంటున్న ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న అట్కర్ కిరణ్ పడ్డాను రద్దు చేయగలరని ములుగు కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ములుగు అదనపు కలెక్టర్ గారు హామీ ఇవ్వడం జరిగింది. కిరణ్ గారి పట్టా రద్దుచేసి పేద ప్రజలకు న్యాయం చేస్తానని వినతి పత్రం కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు భూక్యాపరం సింగ్ లూనావత్ సాంబు నాయక్ పోలిశెట్టి మహేందర్ జాటోత్ కొమ్మల్ హాట్కర్ హేమలాల్ భూక్య పద్మ పాడియా లక్ష్మి కుర్ర వీరమ్మ హాట్కర్ సమ్మక్క తదితరులు పేద ప్రజలు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

## ఆర్ డి టి ఆధ్వర్యంలో నిత్య అవసర సరుకులు పంపిణీ

**ప్రతి నెల బాలింతలకు, గర్భిణి స్త్రీలకు,**
**రక్తహీనత గురించి అవగాహన సదస్సు**
**. డాక్టర్ రమేష్ బాబు.**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** రూరల్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నాడు పసర గ్రామపంచాయతీ ఆవరణంలో ముఖ్య అతిథిగా కార్యదర్శి శ్వేత ను ఆహ్వానించి, ఆమె చేతిలో మీదుగా చిన్నపిల్లలకు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పంపిణీ చేశారు. ప్రతినెల 45 గ్రామాలకు చెందిన, చిన్న పిల్లలకు, గర్భిణి స్త్రీలకు, బాలింతలకు,వృద్ధులకు, పోషకాహారం ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందని ఆర్డిటి డాక్టర్ రమేష్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు, రక్తహీనత ఎక్కువగా ఉండడం వలన,తగినంత ఆహారం తీసుకో లేకపోవడం వలన, పిల్లలు, బాలింతలు, గర్భిణి స్త్రీలు, వీరిలలో రక్తహీనత అధికంగా ఉంటుందని,( హనిమియా ) రక్తహీనత కారణంగా పుట్టబోయే పిల్లల్లో బరువు తక్కువగా పుట్టడం జరుగుతుందని,గర్భవతులకు కాన్పు కష్టంగా ఉంటుందని, పిల్లలలో ఐరన్ తక్కువగా ఉండటం వలన పిల్లల ఎదుగుదల మీద ప్రభావం పడుతుందన్నారు.అదేవిధంగా డాక్టర్ రమేష్ బాబు ప్రతి నెల 45 గ్రామాలకు సంబంధించిన బాలింతలకు గర్భవతులకు ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తూ సంస్థ నుంచి ప్రతినెలపౌష్టిక ఆహారం సరుకులు అందిస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటిఎల్ సంజీవ, సి.ఓ ప్రతాప్, మూర్తి,గంగాధర్, 45 గ్రామాల ఆరోగ్య కార్యకర్తలు,బాలింతలు గర్భవతులు వృద్ధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కాలం పూర్తి

**ముస్తాబైన ములుగు జిల్లా కలెక్టరేట్**



**ములుగు, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కారు అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా అలాగే ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా కలెక్టర్ రేటు ముస్తాబయింది. రంగురంగుల సిరీస్ బల్బులతో కలెక్టరేట్ కార్యాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో వెలుగులు విరజుముతుంది.

## ములుగులో ప్రజా పాలన విజయోత్సవాల క్రీడలు



**ములుగు డిసెంబర్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఈరోజు ములుగు జిల్లాలోని సమస్త యాజమాన్య పాఠశాలలలో క్రీడలు నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులకు విద్యారంగంలో సాధించిన అభ్యున్నతి మరియు మార్పును విద్యార్థులకు తెలియజేసి, మానసిక ఉల్లాసానికి శారీరకద్రత్వానికి క్రీడలు ఎంతగా ఉపయోగపడతాయో వాటి ఆవశ్యకతను తెలియజేసి విద్యార్థులకు వివిధ క్రీడల పోటీలు పాఠశాల స్థాయిలో నిర్వహించడం జరిగింది.

# నర్సింగ్ కళాశాల నిర్మాణానికి రూ.26 కోట్లు మంజూరు..

**-భూపాపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**-వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాపల్లి

నర్సింగ్ కళాశాల నిర్మాణానికి 26 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. సోమవారం వైద్య కళాశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి హైదారాబాద్ నుండి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సంవత్సరకాలంలో పనులు పూర్తి చేసి భవనాన్ని పూర్తిస్థాయిలో అందిస్తామని తెలిపారు. మెడికల్ కళాశాల విద్యార్థులకు ప్రత్యేకంగా ఎలక్ట్రికల్ బస్సు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వైద్య కళశాల భవన నిర్మాణానికి కాంట్రాక్టర్‌కు రెండు కోట్ల ఇప్పించామని మిగిలిన నిధులు త్వరలోనే మంజూరు చేపించి పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన గదులు, గ్రంధాలయం ఏర్పాటు చేస్తామని తెలిపారు. 150కోట్లతో నిర్మితమవుతున్నటువంటి వైద్య కళశాల భవనాన్ని పనులు వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు 18నెలల్లో కళశాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలతో అందుబాటులో తీసుకోస్తామని తెలిపారు. భూపాలపల్లిలో ఎలాంటి లోటు లేకుండా తల్లిదండ్రులు కంటే మిన్నగా సౌకర్యాలు కల్పిస్తామని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా మంచిగా చదువుకొని భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్యశాఖలో ఖాళీలు భర్తీ చేసేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులకు బెస్ట్ విషెస్ తెలిపారు.

–జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..నర్సింగ్ కళశాలలో 45మంది అభ్యర్థులకు అడ్మిషన్లు కల్పించినట్లు తెలిపారు. మొత్తం 60సీట్లు కేటాయించగా 45మంది విద్యార్థులు ఇప్పటికే జాయిన్ అయ్యారని తెలిపారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, నూతనంగా కోర్సులో చేరిన నర్సింగ్ విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా శిశు వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌క్లినిక్‌ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంభించారు. ప్రతి మంగళవారం థర్డ్ జెండర్స్‌కు క్లినిక్‌లో ప్రత్యేక వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమాలలో అదనపు కలెక్టర్‌లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, వైద్య కళశాల ప్రిన్సిపాల్ రాజేందర్ ప్రసాద్, సంక్షేమ అధికారి చిన్నయ్య, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.








# జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమం ప్రారంభించిన డిఎంహెచ్వో డాక్టర్ బి సాంబశివరావు

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

వరంగల్ నగరం దేశాయిపేట లోని ఎమ్ఎచ్ నగర్ లో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధిని ప్రారంభం దశలోనే గుర్తించి ఏండి టి



చికిత్సను పొందడం అలాగే వ్యాధి వల్ల కలిగే అంగవైకల్యాన్ని కూడా నివారించవచ్చునని అన్నారు. ముఖ్యంగా శరీరంపై తెల్లని ఎర్రని రాగి రంగు మచ్చలు ఆ మచ్చలపై స్పర్శ లేకుండా మొద్దుబారి ఉండడం వల్ల కుష్టి వ్యాధి అని భావించి దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారిని సంప్రదించి సరైన చికిత్స తీసుకోని క్రమం తప్పకుండా మందులను వాడాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కుష్టి వ్యాధి పెద్ద రోగం కాదని రోగాల వల్లే ఇది ఒకటే అని పాపాల వల్ల దేవుడు శాపం వల్ల రాదని కుష్టి వ్యాధి లెప్రి అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని తెలిపారు. అంతేకాకుండా కుష్టి వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం 8000 రూపాయలను సహాయంగా అందిస్తుందని పేర్కొన్నారు. అనంతరం కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం పై కరపత్రాలను డాక్టర్ భరత్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్, జిల్లా ఫిజియోథెరపిస్టు నరసింహారెడ్డి, వైద్య అధికారులు డాక్టర్ టి భరత్ కుమార్, డిపిఎమ్ఓ అనుపమ సూపర్వైజర్ జన్ను కొర్నేలు, కుమార్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వము వెంటనే రెండవ విడుత గొర్లను మంజూరు చెయ్యాలి..

**జిల్లా గొర్ల కాపర్ల విభాగం కన్వీనర్ ముస్కే వెంకటేష్ యాదవ్.**

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో బీజేపీ పార్టీ మండల మాజి అద్యక్షులు జిల్లా గొర్ల కాపర్లా విభాగం జిల్లా కన్వీనర్ ముస్కే .వెంకటేష్ ఈ సంధర్భంగా మీడియాతో మాట్లాడుతూ అప్పటి. టీ అర్ ఎస్ ప్రభుత్వం గొల్ల కుర్మలను మోసం చేసి డీడీలు తీసుకొని నట్టేట ముంచిందని అన్నారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం బీడీలు తీసుకున్న వాటిని రెండో విడత కార్యక్రమాన్ని మొదలుపెట్టి గొర్ల కాపరులకు న్యాయం చేసి గొర్రెలకు ప్రభుత్వ తరఫున ఫ్రీగా నట్టల మందులు వేయించి ఎప్పటికప్పుడు గొల్ల కురుమలను ఆదుకోవాలని ఈ సందర్భంగా వెంకటేష్ మీడియాతో వివరించారు

# ఎస్. ఐ కుటుంబానికి భద్రత చెక్ ను అందజేసిన సిపి

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

వరంగల్ పోలీస్ కమిషనరేట్లో ఎస్. ఐ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో హాస్పటల్ లో చికిత్స పొందిన గత సెప్టెంబర్ 17వ తేదీన మరణించిన ఎస్. ఐ మొగిలి కుటుంబానికి పోలీస్ భద్రత మంజూరు 16లక్షల రూపాయల చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా చెక్కును అందజేశారు. మరణించిన ఎస్.ఐ ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమం ఎ. ఓ రామకృష్ణ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి మార్నేని పరామర్శ

ఐనవోలు, ప్రభుతవార్త

మండల కేంద్రానికి చెందిన బేతి సమ్మి రెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు.కాగా సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామ ర్శించి మనో ధైర్యం కల్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు.ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు



# దాసరి కనకమ్మ కుటుంబానికి పద్మశాలి సంఘం ఆర్థిక సాయం.....

ప్రభాత వా ర్తఎల్కతుర్తి

మండలంలోని సూరారం గ్రామానికి చెందిన దాసరి కనకమ్మ వృద్ధురాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా .వృద్ధ మహిళ చనిపోవడంతో తన కూతురు సమ్మక్క కుటుంబానికి అఖిల భారత పద్మశాలి జిల్లా నాయకులు కుటుంబానికి 5 వేల రూపాయలతో పాటు, కుటుంబానికి కరెంటు మీటర్, నల్లా నీటి సౌకర్యాన్ని కల్పించి న పద్మశాలి సభ్యులు ఈ సంధర్బంగా జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం మాట్లాడుతూ జిల్లా పద్మశాలి సంఘము కుటుంబాన్ని ఆదుకోవడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు . ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం,తో పాటు రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, పులికంటి రాజేందర్, ఉపాధ్యక్షులు ఎస్ సంతోష్, కార్యదర్శి గైనీ సత్యనారాయణ, దేవసాని సదానందం,వేముల సమ్మయ్య, దాసరి నాగభూషణం, దాసరి రాజయ్య, శ్రీనివాసు, బిట్ల రవి, వేముల శివ, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.



# పేదల సమస్యల పరిష్కారానికి ఎర్రజెండానే

ఐనవోలు, ప్రభుతవార్త

పేదల సమస్యలకు ఎర్రజెండానే అనే పరిష్కారమని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చోట్ల చక్రపాణి ఉన్నారు.సోమవారం సీపీఐ(ఎం) 3వ మహాసభ మండలంలోని వెంకటపురం గ్రామంలో నారా యణరెడ్డి ,దర్శనాల సంపత్ అధ్యక్షతన సమావేశ నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చక్రపాణి హాజరై మాట్లా డుతూ పేదల విముక్తికి ఏకైక మా ర్గం ఎర్ర చెందాడే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు ప్రపంచవాప్తంగా భావజాలం ఎద్ద తండా ప్రభంజనం ఉవెత్తున రగు లుతుంది. తిరిగి ఆ రోజులు రావా లంటే పేద కావాలని సిపిఎం. కార్య దర్శివర్గ సభ్యులు సారంపల్లి వాసు దేవ రెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు ఉద్యమాలకు స్పూర్తిగా నిలిచిం దన్నారు. ఎర్ర కందా పేదల జీవు లకు అలాంబనగా నిలిచిందన్నారు. వెట్లు కలిగిన పార్టీగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కా రానికి వారి చూపే ఉద్య మాలను రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన వాగ్దానాల రూ. 1500లు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు.హామీ ఉసేత్తడం లేదన్నా రు.కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ , మండల కార్యదర్శి కాటబోయిన లింగయ్య , మడిగే నాగరాజు, మహేందర్,దరబొమ్మ ,కంటి కవిత పోచమ్మ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ముందు బారులు తీరిన తల్లిదండ్రులు పట్టించుకోని యాజమాన్యం....

**.ప్రభాత వార్త ఎల్కతుర్తి**

మండలకేంద్రంలో ఉన్న గురుకుల పాఠశాలలో విద్యార్థులను చేర్పించిన పుణ్యానికి పిల్లలను చూడడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను తల్లి తండ్రులు మీడియాకు వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలతో పాటు సాంఘిక సంక్షేమ పాఠశాలలో పలు సమస్యలు ఉన్నప్పటికీ వాటిని పక్కనపెట్టి పిల్లలకు ఆరోగ్యం పట్ల ఆడపిల్లకు పలు సమస్యలు ఉన్నప్పటికీ చూద్దామని పోతే గేటు కిపర్లు అధ్యాపకులు కనీసం చూడడానికి కూడా విలు కల్పించకుండా చెయ్యడం విడ్డూరంగా ఉందని గేట్ కిపర్లు పిల్లలతో పేరెంట్స్ తో చెరకుగా వారు మాట్లాడే భాష చిరకు తో మాట్లాడం విన సొంపుగా ఉందని అనాథ ఆశ్రయం లాగా కనిపిస్తుందని విద్యార్థుల తల్లి తండ్రులు తెలిపారు రాను రాను విధానాన్ని బట్టి శూస్తే. ఉస్మానియా ఎంజీఎం లాగా ఉందని ఇంతకన్నా అధ్వనంగా మారిందని అన్నారు హాస్టల్లో కోతుల బెడద పాముల బెడద ఇతర ఇతర సమస్యలు ఉన్నప్పటికీ పిల్లలు ఎల ఉన్నారు తెలుసుకుందాం అని వెళితే అధ్యాపకులు పోన్ తియ్యారు గేట్ ఒపెన్ కాదు అని ఈ సంధర్భంగా తల్లి తండ్రులు తెలిపారు రేపు ఏదైనా జరుగ రాని సమస్యలు జరుగుతే పూర్తి బాధ్యత ప్రిన్సి పాల్ తో పాటు అధ్యాపకులపై ఉందని ఎంపీడీవో. ఎంఆర్ఓ ఎం ఈ ఒ వివిధ సంక్షేమ అధికారుల తో పాటు . ఎబివిపి ఎస్ ఎఫ్ ఐ నాయకులు పర్యవేక్షణ అవసరముందని వారు తెలిపారు.



# ఉద్యమాలకు ఊపిరి తెలంగాణ కళాకారులు

**పథకాల ప్రచారంలో కళాకారుల సేవలు అభినందనీయం**

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కళాజాత ద్వారా ప్రజలకు చేరువయ్యేలా ప్రచారం నిర్వహిస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల సేవలు అభినందనీయమని ఉద్యమాలకు ఊపిరి పోసింది తెలంగాణ కళాకారులేనని జిల్లా కలెక్టర్ సత్య శారదా అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవ యాత్రలో భాగంగా జిల్లా వ్యాప్తంగా టి ఎస్ ఎస్ కళాకారులు అభివృద్ధి సంక్షేమ పథకాలను పాటల ద్వారా ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాడిన పాటలను కలెక్టర్ విని అభినందించారు. ఈ నెల 9 వరకు నిర్వహించనున్న విజయోత్సవాలను జయప్రదం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ ఆయూబ్అలి, దీశ్రీవీ సత్యవాణి, కళాకారులు అంకం రామనాథం, హింగే అరవింద్ కుమార్, రామంచ భరత్, మారముల్లా ఆనందం, తాళ్ల పెల్లి అశోక్ కుమార్, గుగులోతు శాలిని, మాటేటి అనిత, జడల హరిత, మేకల విజయ తదితరులు పాల్గొన్నారు.



# టీ 1104 యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**భీమదేవరపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త:**

టీ 1104 యూనియన్ హనుమకొండ రూరల్ డివిజన్ నూతన కమిటీ ఎన్నికయ్యారు. సోమవారం రోజున జిల్లా ప్రజెంట్ వెంకటరమణ జిల్లా సెక్రటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్తకొండ హరిత హోటల్ లో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు షకీల అహ్మద్, ఎన్పీడీసీఎల్ కంపెనీ అడిషనల్ సెక్రెటరీ రంగారావు హాజరు కాగా రూరల్ డివిజన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీలో డివిజన్ ప్రెసిడెంట్గా మహేందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇల్లు రామకృష్ణ డివిజన్ సెక్రెటరీగా జే మధుకర్ అడిషనల్ సెక్రెటరీగా శివకుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ యూనియన్ సభ్యుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ్యూల్ శామ్యూల్ శంకర్ సృజన్ తిరుపతి యూనియన్ సభ్యులు పాల్గొన్నారు



# త్వరగా ప్రజా సమస్యలను పరిష్కరించండి :బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

**నగర ప్రజల నుండి వినతులు స్వీకరణ**

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్**

బల్దియా ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని వివిధ సంబంధ సమస్యల పరిష్కారం కోసం స్వీకరించిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా 1.ఇంజనీరింగ్....16 2.హెల్త్ సానిటేషన్......06 3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...02 4.టౌన్ ప్లానింగ్....39 5.మంచినీటి సరఫరా.......02 6.సాధారణ విభాగం.....01 మొత్తం = 66.. గా అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి హెచ్ ఓ రమేష్ బయాలజిస్ట్ మాధవ రెడ్డి డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు కృష్ణారెడ్డి ప్రసన్న రాణి ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ స్థల పరిశీలన

**ఐనవోలు,ప్రభాతవార్త అయినవోలు**

శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ ఆధ్వర్యంలో ఊరగుట్ట పైన కొండపోచమ్మ ఆలయాన్ని ని ర్మించుటకు గాను సోమవారం గు ట్టపైన ఆలయ ఈవో అద్దంకి నాగే శ్వరరావు స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ,అర్చకులు పాతర్లపాటి నరేష్ శర్మ ,నందనం భాను ప్రసాద్ శర్మ, జూనియర్ అ సిస్టెం ట్ అద్దంకి కిరణ్ కుమార్ త దితరులు ఉన్నారు.






# స్కూల్ బస్సుల అతివేగం

**నడికూడ,ప్రభాతవార్త:**

గ్రామాలకు వచ్చే స్కూల్ వ్యాన్ల అతివేగం కొందరి తల్లి దండ్రులను ఆందోళన కలిగిస్తుంది.ప్రైవేటు స్కూళ్లల్లో చదివించే తల్లిదండ్రులు వారి పిల్లలను స్కూల్ వ్యాన్ ఎక్కించి స్కూల్కు పంపించామని అనుకుంటున్నారు కాని కొందరు స్కూల్ వ్యాన్ డ్రైవర్లు వ్యాన్లు అతివేగంగా నడుపుతున్నారని గ్రామాల్లో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు.పిల్లలను తీసుకెళ్లే వ్యాన్లు అజాగ్రత్తగా నడుపుతున్నా సంబందిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినపడుతున్నాయి.రోడ్డు క్రాసింగ్ల వద్ద గ్రామాల్లో మూలమలుపుల వద్ద డ్రైవర్లు జాగ్రత్తలు పాటించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.




పరకాల రూరల్ గ్రామాలైన నడికూడ మండల పరిది గ్రామాల విద్యార్థులు పరకాల,హన్మకొండ పలు ప్రైవేటు స్కూళ్లలో చదివే పిల్లలను తీసుకెళ్లడానికి ఆయా స్కూల్ యాజమాన్యాలు పంపించే బస్సులు గ్రామాలకు వచ్చి పిల్లలను పిక్అప్ చేసుకోని స్కూల్ అయిపోగానే మళ్లీ గ్రామాలలో ఇంటికి డ్రాప్ చేయడం జరుగుతుంది.అంతే కాకుండా కొన్ని స్కూల్ వ్యాన్లలో సీట్ కెపాసిటికి మించి పిల్లలను ఎక్కించుకొని వెళ్తున్నారు.స్కూల్ యాజమాన్యాలు తల్లిదండ్రుల వద్ద నుండి స్కూల్ ఫీజులతో పాటు వ్యాన్ ఫీజు కూడా వసూలు చేయడం జరుగుతుంది.కాని పిల్లలు కూర్చోవడానికి సీటు ఉండకపోవడంతో విద్యార్థులు వ్యాన్లో నిలబడి వెళ్తున్నారు.

పాఠశాల విద్యార్థులను తీసుకెళ్లే స్కూల్ బస్సులు నిబందనలు పాటించకుండా నడుపుతున్నా సంబందిత అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.బసు డ్రైవర్లకు యూఫామ్,వ్యాన్లో అటెండర్ కూడా ఉండాలి కాని కొన్ని బస్సుల్లో కనపడడం లేదు.స్కూల్ యాజమాన్యాలు జాగ్రత్తలు పాటించాలని కొందరు తల్లి దండ్రులు కోరుతున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్**

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగి నప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి,డిఆర్ఓ విజయలక్ష్మి , వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి లు, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి పాల్గొని ప్రజ ల సమస్యల పైన వచ్చి న ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులు 10,011 కాగా 9,347 దరఖాస్తులను పరిష్కరించడమైనదని, నిన్న జరిగిన ప్రజావాణి దరఖాస్తులో కలిపి 772 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారు ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో 108 దరఖాస్తులు వచ్చాయని ఎక్కువగా భూ సంబంధిత సమస్యల పై 53 దరఖాస్తులు రాగా, జిల్లా కలెక్టరేట్ సూపర్డెంట్ 6, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ 5, పోలీస్ శాఖ 2, జిల్లా విద్యాశాఖ 4, జిల్లా, వ్యవసాయశాఖ 1, జిడబ్ల్యూసి 8, రీజనల్ కోఆర్డినేటర్స్ 1, జిల్లా ఉపాధి శాఖ 2, డిస్ట్రిక్ సివిల్ సప్లై 3, డిఆర్డిఓ 17, లీడ్ బ్యాంకు మేనేజర్ 2, జిల్లా పంచాయతీ శాఖ 2, బీసీ సంక్షేమ శాఖ 1, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ 1 దరఖాస్తులు వచ్చాయని వాటిని సంబంధిత జిల్లా అధికారులు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**- సమీక్షలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా ఆదేశించారు. సోమవారం జిల్లాలోని కలెక్టరేట్‌లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లానుంచి గ్రూప్‌-4కు ఎంపికైన 121మంది జూనియర్ అసిస్టెంట్‌లుగా ఎంపికైనందున వారికి ఈనెల 4న పెద్దపల్లి జిల్లాలో నిర్వహించే భారీ బహిరంగ సభలో యువ వికాసం పథకంలో భాగంగా సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందచేయడం జరుగుతుందని, అందుకుగాను మూడుబస్సుల్లో వారిని తరలించనున్నట్లు, తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**-సీఎం కప్‌ను విజయవంతంగా నిర్వహించాలి..:**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికానున్న నేపథ్యంలో ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా సీఎం కప్‌ను విజయవంతంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈమేరకు ఈఎల 7,8తేదీల్లో జీపీల్లో ,10నుంచి 12తేదీల్లో మండలాల్లో, 7నుంచి 9వరకు మున్సిపాలిటీల్లో, 16నుంచి 21తేదీల్లో జిల్లాస్థాయిలో, 27నుంచి జనవరి 2వరకు రాష్ట్రస్థాయిలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే అథ్లెటిక్స్‌లో రన్నింగ్, షాట్‌పుట్, లాంగ్‌జంప్, డిస్కస్‌త్రో, జావెలిన్‌త్రోలో జూనియర్, సబ్‌జూనియర్, సీనియర్ కేటగిరిల వారీగా వాలీబాలన, ఫుట్‌బాల్, ఖోఖో, కబడ్డీలో మహిళలు, పురుషుల విభాగాల వారీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటుచేశామని, ఇందులో భాగంగా చైర్మన్‌గా జీపీ కార్యదర్శి, హెచ్‌ఎం మెంబర్ కన్వీనర్‌గా, పీఈటీ సీనియర్ ఆటగాడు, వీఏలు సభ్యులుగా వ్యవహరిస్తారని,



మండలస్థాయిలో చైర్మన్ గా మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో మెంబర్ కన్వీనర్‌గా, తహసీల్దార్, ఎంఈఓ, ఎస్ఐ సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ క్రమంలో నేడు (మంగళవారం) మధ్యాహ్నం మండలస్థాయిలో సమన్వయ సమావేశాన్ని నిర్వహించాలని, సీఎం కప్‌ను నిర్వహించేందుకు షెడ్యూల్, సమయం, మౌళిక వసతులను ఏర్పాటు చేయాలని, మెడికల్ సిబ్బంది తప్పనిసరిగా ఉండాలని ఆయా సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే జిల్లాలో సర్వేడేటా ఎంట్రీ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని, అధికారులను, తహసీల్దార్లు, ఎంపీడీవోలను కలెక్టర్ ఈసందర్భంగా అభినందించారు. అనంతరం జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల పోస్టర్లను అదనపు కలెక్టర్లు, ఆయా శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. సమీక్ష సమావేశంలో జనగామ,స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్న, డిప్యూటీ జడ్పీ సీఈవో సరిత, డీఆర్‌డీవో వసంత, డీపీవో స్వరూప, డీఏఓ రామారావునాయక్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాకు రూ.26కోట్లతో నర్సింగ్ కళాశాల మంజూరు

**- వర్చువల్ విధానంలో నర్సింగ్ కళాశాల ప్రారంభం**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, డిసెంబరు2 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకు రూ.26కోట్లతో నర్సింగ్ కళాశాల మంజూరైందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికానున్న నేపథ్యంలో ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులతోకలిసి సీఎం రేవంత్‌రెడ్డి జనగామ జిల్లాలో కొత్త నర్సింగ్ కళాశాలలను,




మైత్రి ట్రాన్స్‌క్లినిక్‌లను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లాలోని చంపక్‌హిల్స్ పరిధిలో గల వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తోకలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు రూ.26కోట్లతో నర్సింగ్ కళాశాల మంజూరైందని తెలిపారు. తాత్కాలికంగా పట్టణంలోని ధర్మకంచలోని ఎస్సీ వసతిగృహంలోని మొదటి అంతస్తులో తరగతులను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మూడు దఫాలుగా జరిగిన ప్రవేశాల ప్రక్రియలో మొత్తం 59మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారన్నారు. అదేవిధంగా ఈకార్యక్రమం ద్వారా జిల్లాకు మూడు అంబులెన్స్‌లు కేటాయించినట్లు తెలిపారు. నర్సింగ్ కాలేజ్ వర్చువల్‌గా ప్రారంభమైన శుభ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ రవీందర్‌గౌడ్, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.సుధా, మెడికల్‌కాలేజీ ప్రిన్సిపాల్ గోపాల్‌రావు, ఇతర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ

*జనగామ టౌన్, డిసెంబరు2 ప్రభాతవార్త :*

అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లాకేంద్రంలోని నెహ్రూపార్కు వద్దనుంచి బస్టాండ్ చౌరస్తావరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఇప్పటివరకు జిల్లానుంచి 3150మంది ఎఆర్‌టీ కేంద్రాలలో తమ పేరును నమోదు చేయించుకున్నారని, వీరిలో 1119మందికి ప్రతినెల ఎయిడ్స్ మందులు ప్రభుత్వం ద్వారా ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని, 635మందికి ప్రతినెల రూ.2,016 ఎఆర్‌టీ పెన్షన్ ప్రభుత్వం ద్వారా అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఐసీటీసీ కేంద్రాలు రెండు, తల్లినుంచి హెచ్‌ఐవీ పిల్లలకు రాకుండా చేసే కేంద్రం ఎఫ్ఐసీటీసీ కేంద్రాలు 13(పీహెచ్‌సీ11, పీపీపీ2, సీబీఎస్1),



ఎఆర్‌టికేంద్రం1, సుఖవ్యాధి కేంనరదం 1, విహాన్‌కేర్ అండ్ సపోర్టు కేంద్రం 1, బ్లడ్ బ్యాంక్ 1 పనిచేస్తున్నాయని తెలిపారు. హెచ్‌ఐవిపై అవగాహన కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, కళాశాలల్లో హెచ్‌ఐవి, టీబీ, బ్లడ్ డొనేషన్‌పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి వ్యాసరచన, వక్తృత్వపోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ డా.రవీందర్‌గౌడ్, స్టేషన్‌ఘన్‌పూరన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా.సుధీర్, ప్రోగ్రాం అధికారి డా.భాస్కర్, ఐసీటీసీ కౌన్సిలర్ సతీష్‌కుమార్, మెడికల్ అధికారి డాక్టర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీచేసిన ఏటీడీఓ

*జనగామ టౌన్, డిసెంబరు2 ప్రభాతవార్త :*



విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించేందుకు గాను ఉపాధ్యాయులు అందుకు అనుగుణంగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని జనగామ ఏటీడీఓ రూపాదేవి సూచించారు. జనగామలోని ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాలను సోమవారం జనగామ ఏటీడీఓ రూపాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలోని అన్ని తరగతులను పరిశీలించి అడిగి సమస్యలను తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ తరగతి గదులు సరిపోను లేకపోవడం వల్ల డ్యూయల్ డెస్క్ లేకపోవడం వల్ల కింద కూర్చోలేక చాలా ఇబ్బంది పడుతున్నామని విద్యార్థులు తెలిపారు. అదేవిధంగా పాఠశాలకు ఓహెచ్‌ఆర్ ఏర్పాటు చేయాలని, చల్లికాలం స్వెటర్స్, బ్లాంకెట్స్ పంపిణీ చేయాలని విద్యార్థులు కోరారు. అనంతరం ఏటీడీఓ రూపాదేవి మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో వందశాతం ఫలితాలు సాధించాలని, దానికి అనుగుణంగా ఉపాధ్యాయులు వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. అలాగే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మంచి ఆహార పదార్థాలు అందించాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలకు లోనుకాకుండా తపనతో జీవితంలో గొప్పస్థాయికి ఎదగాలని, కసితో చదవాలని కోరారు. విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో సత్రృవర్తన కలిగి ఉండాలన్నారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా పాఠశాలను సందర్శించిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఏటీడీఓ రూపాదేవి ని శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయలనుద్దేశించి మాట్లాడుతూ 250మంది పేద పిల్లలు మన దగ్గర విద్యనభ్యసిస్తున్నారని, వారి జీవితం ఉపాధ్యాయుల్లో చేతుల్లో చక్కగా రూపుదిద్దుకోవాలని ఈసందర్భంగా ఉపాధ్యాయులు వారికి చక్కటి మార్గదర్శనం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చిరాం, స్టాఫ్ సెక్రటరీ వాసు, రతన్‌సింగ్, జయరాం, రాములు, రాజయ్య, ఉపేందర్, వీరన్న, సారయ్య, స్వరూప, స్వాతి, పరమేశ్వర్, శత్రు తదితరులు పాల్గొన్నారు.


## నేడు ఓంసాయి గార్డెన్‌లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

*జనగామ టౌన్, డిసెంబరు2 ప్రభాతవార్త :*

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని ఈనెల 3వ తేదీ (మంగళవారం ) ఉదయం 11గంటలకు జనగామ పట్టణంలోని సిద్దిపేట రోడ్డులోగల ఓంసాయి గార్డెన్‌లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి డి.ఫ్లోరెన్స్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగామలోని దివ్యాంగులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీ ఉమామహేశ్వర స్వామి సేవలో డీసీపీ

*జనగామ కల్చరల్, డిసెంబరు 2 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీలో గల శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో వెస్ట్‌జోన్ జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ సోమవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రదోషకాల పూజా కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్రనాయక్ పాల్గొని శ్రీ ఉమామహేశ్వరస్వామికి పూలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి సాంబమూర్తి, పంతులు ప్రభాకర్, శ్రీకాంత్, హైమ, రేణుక, రమ, విజయ్, రాజు, వినయ్ పాల్గొన్నారు.

# బాలాజీ టెక్నో స్కూల్లో వాతావరణ కాలుష్య నివారణ దినోత్సవం

నర్సంపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త

బాలాజీ టెక్నో స్కూల్లో వాతావరణ కాలుష్య నివారణ దినోత్సవం నిర్వహించారు. ఆధునిక సమాజంలో పారిశ్రామికీకరణ కారణంగా వాహనాల వినియోగం ఎక్కువ కావడం తదితర కారణాల వలన వాతావరణంలో విపరీతమైన కాలుష్యం ఏర్పడిందని, ఈ వాతావరణ కాలుష్యంలో అనేక రుగ్మతలు ఏర్పడి మానవజాతి మనుగడే ప్రశ్నార్థకంగా మారిన పరిస్థితులు నెలకొన్నాయని, వీటిని నివారించడం మనందరి బాధ్యత అని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో జాతీయ వాతావరణ కాలుష్య నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఎన్‌సిసి పదవ బెటాలియన్ సూచనల మేరకు సోషల్ సర్వీసెస్ కమ్యూనిటీ డెవలప్మెంట్‌లో భాగంగా ఎన్‌సిసి విద్యార్థులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఇది దేశ సమస్య కాదని ఇది ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడుతున్న సమస్యని దీనిని అందరం సామూహికంగా ప్రయత్నం చేసినప్పుడే మనం ఈ ప్రమాదం నుండి బయట పడగలమని వారన్నారు. ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ ఎండి రియాజుద్దీన్, యాకూబ్ రెడ్డి, ప్రదీప్, క్రాంతి కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




# నర్సంపేట వార్త

నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## కరాటే పోటీల్లో మదర్స్‌ల్యాండ్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ

నర్సంపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త



ఆదివారం బిఎంఆర్ కరాటే అకాడమీ వారు వరంగల్‌లోని జకరయ్య ఫంక్షన్ హాల్ నిర్వహించినటువంటి రెండవ జాతీయస్థాయి కరాటే పోటీల్లో పలు రాష్ట్రాల కరాటే మాస్టర్లు మరియు 2000మంది కరాటే విద్యార్థులు పాల్గొనగా నర్సంపేట మదర్స్‌ల్యాండ్ హైస్కూల్ కరాటే విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలిచారు. కరాటే పోటీలలో 12 సంవత్సరాల బాలుల కటాస్ విభాగంలో బి.గణేష్, ఎం.కార్తీక్ గోల్డ్ మెడల్ సాధించగా, డి.చరణ్, డి.సాయితేజ, ఎస్.తేజ, పి.హర్షిత్ రావ్, కె.వరుణ్ తేజ సిల్వర్ మెడల్ సాధించారు. కరాటే పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను మదర్స్ ల్యాండ్ స్కూల్ చైర్మన్ పి.రమేష్, ప్రిన్సిపల్ పి.నవిత, ఉపాధ్యాయ బృందం అభినందించారు. వీరికి శిక్షణ ఇచ్చినటువంటి మదర్స్ ల్యాండ్ హైస్కూల్ కరాటే కోచ్ షేక్ జానీ మాస్టర్‌కి బెస్ట్ కోచింగ్ అవార్డు రావడం సంతోషకరమని తెలియజేశారు.

## ఉత్తమ ఎన్సిసి ఏఎన్ఓగా విజ్‌డమ్ హైస్కూల్ ఉపాధ్యాయుడు

నర్సంపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త



ఉత్తమ ఎన్సిసి ఏఎన్ఓగా విజ్‌డమ్ హైస్కూల్ ఉపాధ్యాయుడు ప్రశాంత్ కుమార్ ఎంపికయ్యారు. సోమవారం ఎన్సిసి దేను పురస్కరించుకొని ఎన్సీసి ట్రూప్స్‌ను సమర్థవంతంగా నిర్వహించిన 10(టి) బెటాలియన్ అసోసియేట్ ఎన్సిసి ఆఫీసర్(థర్డ్ ఆఫీసర్) పి.ప్రశాంత్ కుమార్‌ను ఉత్తమ ఎన్సిసి ఏఎన్ఓగా ఎంపిక చేసినట్లు ఎన్సిసి 10(టి) బెటాలియన్ వరంగల్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్‌రామ్ మధురై తెలిపారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లాలోని 10(టి) బెటాలియన్‌లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఏఎన్ఓ ప్రశాంత్ కుమార్‌ని హన్మకొండలోని ఎన్సిసి కార్యాలయంలో ఈ అవార్డు మరియు ప్రశంసా పత్రాన్ని అందించినట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఎస్ఎం ప్రేమ్ శంకర్, సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, మరియు ఇతర ఏఎన్ఓలు పాల్గొన్నారు. విద్యార్థులతో క్రమశిక్షణను పెంపొందిస్తూ దేశ భక్తితో పాటు వివిధ రకాల సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి పాఠశాల పేరుని ఇనుమడింపజేసిన విజ్‌డమ్ హైస్కూల్ ఎన్సిసి థర్డ్ ఆఫీసర్ పి ప్రశాంత్ కుమార్‌ని మండల విద్యాశాఖాధికారి సారయ్య, స్కూల్ డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ ఇంచార్జి నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానాలతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## వాసవి కళ్యాణ మండపంలో కోటి హరిద్ర కార్యక్రమం

నర్సంపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త



వాసవి కళ్యాణ మండపం యందు సోమవారం వాసవి మహిళా విభాగ్ వారి ఆధ్వర్యంలో కోటి హరిద్ర గౌరమ్మ కార్యక్రమను వేద పండితులచే రంగ రంగ వైభవంగా వాసవి మహిళ విభాగ్ అధ్యక్షులు శింగిరికొండ రజిని, కార్యదర్శి చందా స్రవంతి, కోశాధికారి ఇమ్మడి పద్మ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల కమిటీ అధ్యక్షులు శింగిరికొండ మాధవశంకర్ ఉదయం 10గంటలకు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వాసవి మాత ప్రార్థన గీతం, పూజ కార్యక్రమం మొదలు దేవతా ఆహ్వానం కలశ స్థాపన, మాలర్పణ, అమ్మవారికి కోటి గౌరమ్మలతో పూజ, అమ్మవారికి సారే అప్పచెప్పడం, కోటి వత్తి వెలిగించడం, కోటి గౌరమ్మల సమర్పణ వచ్చిన భక్తులందరితో కోటి హరిద్ర గౌరమ్మ కార్యక్రమంనకు విరాళాలు అందచేసిన వారికి సన్మాన కార్యక్రమం చేశారు. కోటి గౌరమ్మలను పురవీధుల గుండా నర్సంపేటలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్బా రమేష్, తోట బాల భాస్కర్ గుప్తా, వంగిటి గోవర్ధన్, వేముల రాజు, బ్రాహ్మణపల్లి సుమన్, అంచూరు కృష్ణమూర్తి, నాగమల్ల కృష్ణమూర్తి, పిన్నా రామనాథం, గరైపల్లి శ్రీనివాస్, బాదం విజయ్, మాదారపు చంద్రశేఖర్, దొడ్డ రవీందర్, వకిలం కృష్ణమూర్తి, శ్రీరామ్ ఈశ్వరయ్య, ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలి

చెన్నారావుపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని ఎంపీడీవో శ్రీవాణి అన్నారు. మండలంలోని జల్లి హైస్కూల్ యందు విద్యార్థులకు నమూనా గ్రామపంచాయతీ ఎన్నికలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులు గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ ఓటింగ్ విధానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటు హక్కును తల్లిదండ్రులు వయోజనులు వినియోగించుకునే విధంగా చేయాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు నిర్వహిస్తున్న మాక్ గ్రామపంచాయతీ ఓటింగ్ సరళిని పరిశీలించారు. విద్యార్థులకు ఓటింగ్ ప్రాముఖ్యతను వివరించారు. స్థానిక పాఠశాల హెచ్ఎం సరళ, ఉపాధ్యాయులు పుల్లూరి జన్నీహన్, వెంకటేశ్వరరావు, నాగేంద్ర చారి, సరిత, అశోక్, అనిత, శైలజ, పద్మ, భిక్షపతి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

నల్లబెల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



మండలంలోని రుద్రగూడెం గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్, నర్సంపేట వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం, సురేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజ్మీర తిరుపతి, మామిండ్ల రాజిరెడ్డి దాగల కృష్ణ, బేతి భరత్, కర్ణాకర్, కోటి శివకుమార్, హన్మంత్ పాల్గొన్నారు.

## సీపీఎం జిల్లా మహాసభ జయప్రదం

నర్సంపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త




నవంబర్ 29, 30వ తేదిల్లో నిర్వహించిన సిపిఎం వరంగల్ జిల్లా 20వ మహాసభకు సహాయ సహకారాలు అందించిన వారికి సిపిఎం వరంగల్ జిల్లా నాయకులు ఈసంపెల్లి బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1995వ సంవత్సరంలో దాదాపు 30 సంవత్సరాల తర్వాత 20వ మహాసభలు అంగరంగ వైభవంగా విజయవంతంగా జరుపుకోవడం జరిగింది. ఈ సభకు సహాయ సహకారాలు అందించిన ప్రజలకు, వ్యాపారస్తులకు, మున్సిపల్ అధికారులకు, పోలీసులకు, పత్రిక విలేకరులకు పార్టీ సానుభూతి పరులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోవు కాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి, నమిండ్ల స్వామి, పరికి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్పుపై సమావేశం

దుగ్గొండి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి కప్పుపై పంచాయతీ కార్యదర్శులకు, పోలీస్ డిపార్ట్మెంట్, రెవిన్యూ, విద్యాశాఖతో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో క్రీడలపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడివో డాక్టర్ అరుందతి మాట్లాడుతూ ఈ నెల 5లోపు క్రీడాకారుల జాబిత మండల పరిషత్ కార్యాలయంలో ఇవ్వాలన్నారు. మూడు రకాల ఆటలు కబడ్డీ, వాలీబాల్, కోకో ఆటలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, డిప్యూటి తహసీల్దార్ ఉమారాణి, ఎంపివో శ్రీధర్‌గౌడ్, పీఈటీలు పాల్గొన్నారు.

# నేటి 2కే రన్ ను విజయవంతం చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 2, ప్రభాతవార్త*

ప్రజా పాలన, ప్రజా విజయోత్సవ వేడుకల్లో భాగంగా నేడు మంగళవారం ఉదయం జిల్లా కేంద్రంలోని డా. బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానం నుండి డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించనున్న 2 కే రన్ లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రజలు, యువతీ, యువకులు ప్రతి ఒక్కరు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. 2 కే రన్ నిర్వహణపై సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల్లో భాగంగా 2కే రన్ నిర్వహించాల్సి ఉన్నదని తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రతి ఒక్కరు డా. బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానానికి చేరుకోవాలని, అక్కడి నుండి ప్రధాన రహదారిలోని డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు 2 కే రన్ నిర్వహించడం జరుగుతుందని



ఆయన పేర్కొన్నారు. ప్రజా పాలన, ప్రజా విజయోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు చేయాల్సిన కార్యక్రమాలపై ప్రతి శాఖకు షెడ్యూల్ ఇచ్చారని, అట్టి షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త



## ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**

**రూ 2 ఓట్ల నిధులతో కల్వర్టుల శంకుస్థాపన.**

*చిట్యాల, డిసెంబర్ 2 ప్రభాతవార్త :*

బి ఆర్ ఎస్ ప్రభుత్వం పది ఏళ్లలో చేయని అభివృద్ధి పనులను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల్లో చేసి నిరూపించిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసే ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వామని అన్నారు. చిట్యాల మండల కేంద్రం నుండి టేకుమట్ల మండల కేంద్రం వరకు బీటీ రోడ్డుపై ఉన్న లో లెవెల్ వంతెనలను హై లెవల్ వంతెనల నిర్మాణం కోసం తలపెట్టిన పనులను సోమవారం ఎమ్మెల్యే గంధ సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందని తెలిపారు. వర్షాకాలం సీజన్ లో లో లెవెల్ కల్వర్టుల ద్వారా అనేకమంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేపథ్యంలో చిట్యాల మండల కేంద్రం నుండి టేకుమట్ల మండల కేంద్రం వరకు ఉన్న లో లెవెల్ వంతెన నిర్మాణం కోసం రూ 2 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందని చెప్పారు. అలాగే మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి నుండి సిరిసేడు వరకు ఉన్న కల్వర్టులను హై లేవలు చేసేందుకు రూ 1.50 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు గ్రామ, మండలాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం కోసం రూ 650 కోట్ల నిధులు మంజూరి అయ్యాయని, త్వరలో టెండర్లను పిలిచి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. బుద్ధారం నుండి చల్లగరి మీదుగా కుడవటంచ రోడ్డు, ఫ్లడ్ లైట్ల ఏర్పాటు కోసం రూ 60 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సిసి రోడ్, సైడ్ డ్రైనేజీ లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో రూ 5 కోట్ల చొప్పున మంజూరు చేసి సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ నిధుల నుండి, సి ఆర్ ఆర్, ఎం ఆర్ ఆర్ ద్వారా రూ 100 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి నిధులతో పనులు ప్రారంభించి, పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రత్యేకంగా నియోగ వర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ అభివృద్ధి పదంలో ముందు వరసలో నిలిపేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గూట్లో తిరుపతి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, జిల్లా మండల నాయకులు దొడ్డి కిష్టయ్య, చిలుకల రాజ కొమురయ్య, బుర్ర శ్రీనివాస్, గడ్డం కొమురయ్య, గజ్జి రవీందర్, కామెడీ రత్నాకర్ రెడ్డి, గంగాధరి రవీందర్, క్యాతం మార్కండేయ, అరకొండ కుమార్, పువ్వాటి వెంకటేశ్వర్లు, చింతల సు మన్ ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేష్, ఏఈ లు అనిల్ కుమార్, నవీన్ రెడ్డి, కాంట్రాక్టర్ వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## రైలు పట్టాల మాదిరిగా జిల్లా కేంద్రం రహదారి

*భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 2, ప్రభాత వార్త :*



ద్విచక్ర వాహనదారుడు అదుపుతప్పి తీవ్ర గాయాలయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రధాన జాతీయ రహదారి రైలు పట్టాల మాదిరిగా గుంతలమయంతో మారిపోయింది. నిత్యం వందలాది ఇసుక లారీలు మరియు బొగ్గు ట్రాన్స్పోర్ట్ లారీల అధిక లోడ్లతో రహదారి పూర్తిగా ధ్వంసం అయింది. దీంతో ద్విచక్ర వాహనదారులు ఆ రహదారిపై వెళ్లాలంటే జంకుతున్నారు. భూపాలపల్లి బాంబుల గడ్డ నుండి చెల్పూరు వరకు రోడ్డుకు ఒకవైపు రోడ్డు భారీగా ధ్వంసం అయింది. దీంతో ద్విచక్ర వాహనదారులు ఆ రోడ్లపై వెళ్తుంటే టైర్లు అదుపుతప్పి కింద పడి పై తీవ్ర గాయాల పాలవుతున్నారు. ద్విచక్ర వాహనదారులు నిత్యం 10 నుండి 20 మందికి తీవ్ర గాయాల పాలై హాస్పిటల్ కు తరలుతున్నారు. ఈ రోడ్లను పట్టించుకునే నాథుడే లేడా అని ప్రజలు స్థానికులు చర్చించుకుంటున్నారు. సోమవారం సాయంత్రం వేళ స్థానిక హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఎదురుగా బొబ్బులోని పల్లి గ్రామానికి చెందిన అజ్మీర రవి అనే వ్యక్తి పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై జిల్లా కేంద్రానికి రాగా గుంతల రోడ్డుపై అదుపుతప్పి కింద పడిపోయాడు. దీంతో తలకు, మొహానికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అతన్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సంబంధిత జిల్లా అధికారులు స్పందించి రోడ్లను సాధ్యమైనంత త్వరగా రిపేరు చేయించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*



ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేగొండ మండల ఫోటోగ్రాఫర్ల సంఘం ఎన్నిక అధ్యక్ష, కార్యదర్శులుగా జంబుల రఘు, రాజేందర్ నాయక్

*ప్రభాతవార్త, రేగొండ :*



రేగొండ మండల ఫోటోగ్రాఫర్ల సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా నియమించు కున్నారు. అధ్యక్షులుగా దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన జంబుల రఘు, ప్రధాన కార్యదర్శిగా ఆర్జీ తండాకు చెందిన రాజేందర్ నాయక్ ను ఏకగ్రీవంగా నియమించారు. ఉపాధ్యక్షులుగా జోరు సుదర్శన్, ఎల్లండి రాకేష్, కోశాధికారిగా బండి కమలాకర్, సహాయ కార్యదర్శిగా సింగరి కిరణ్, గౌరవ అధ్యక్షులుగా రొంటాల శంకర్, సభ్యులుగా చుక్కా ప్రశాంత్, శ్రీరాముల రాజేందర్, చుట్టాకుల సుమన్, గడ్డే శివాజీ లను నియమించారు. నూతనంగా ఏర్పాటైన మండల కమిటీకి పలువురు ఫోటోగ్రాఫర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జంబుల రఘు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*భూపాలపల్లి క్రైమ్, డిసెంబర్ 2, ప్రభాతవార్త*




ప్రజలు వివిధ రకాల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా 18 మంది బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను ఓపిగ్గా విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అలసత్వం వహించవద్దని ఎస్పీ పేర్కొన్నారు.

## కోటగుళ్లలో భూపాలపల్లి ఐబి ఈఈ పూజలు

*ప్రభాతవార్త, ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో భూపాలపల్లి ఐబి ఈ ఈ బసవ ప్రసాద్ గౌడ్ సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూపాలపల్లి డి ఈ ఈగాపనిచేస్తున్నాయన ఈఈగా అడిషనల్ ఫుల్ చార్జ్ తీసుకున్న సందర్భంగా ఆలయాన్ని సందర్శించి స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# మానుకోటను హెచ్.ఐ.వి రహిత జిల్లాగా మార్చాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్‌టోప్పో**

మహబూబాబాద్,డిసెంబర్2,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాను హెచ్.ఐ.వి రహిత జిల్లాగా మార్చడంలో యువత పాత్ర కీలమమని మహబూబాబాద్ జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టోప్పో అన్నారు. ప్రపంచ ఎయిడ్స్‌డేను పురస్కరించుకొని సోమవారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఐఎంఏ హాల్ వరకు ర్యాలీ నిర్వహించగా సీనియర్ సివిల్ జడ్జి సురేష్‌తో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐఎంఏ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాది గ్రస్థులందరు క్రమం తప్పకుండా వాడుతూ పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, ఆత్మస్థైర్యంతో



అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి.మురళిధర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు వైద్య ఆరోగ్యశాఖ పక్షాన నిర్వహిస్తున్న కార్యక్రమాలపై వివరించారు. హెచ్.ఐ.వి సోకిన తల్లి నుండి బిడ్డకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముందులు క్రమం తప్పకుండా తీసుకొని ఏ.ఆర్.టి సిబ్బందిచే సలహాలను తీసుకొని జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకన్న, ఆర్‌యంఓ డాక్టర్ జగదీశ్వర్, ప్రొగ్రాం అధికారులు విజయ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లీల, టిఎన్‌జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, సురేందర్, కొప్పు ప్రసాద్, సారయ్య, రమేష్, శాంతరాజ్, విహన్, కెవి రాజు, గీత, ఎల్లయ్య, వాల్యా, సబ్‌యూనిట్ ఆఫిసర్ రామకృష్ణ, నీలిమ, శ్వేత, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## నేటి నుండి మార్కెట్‌లో పత్తికోనుగోలు బంద్

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్2,ప్రభాతవార్త: మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు ధాన్యం అధికంగా రావడంతో పత్తికొనుగోలు బంద్ చేస్తున్నట్లు మార్కెట్ కార్యదర్శి షంషీర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్‌లో అన్ని యార్డులో ధాన్యంతో నిండిపోయినందున స్థలం లేకపోవడంతో పత్తి వ్యాపారస్థులు పత్తి కొనుగోలు చేయమని వ్రాతపూర్వకంగా రాసి ఇచ్చారని దీంతో పత్తి కొనుగోలును బంద్ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు గమణించి పత్తిని మార్కెట్‌కు తీసుకరావొద్దని సూచించారు. అదేవిధంగా ధాన్యం అధికంగా రావడంతో బస్తాలు నింపడం, కాంటాలు పెట్టడం ఆలస్యం అవుతుందని రైతులు ప్రతి బుధవారం ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకరావొద్దని సూచించారు.

## పోలీసులపై ప్రజలకు నమ్మకాన్ని పెంచాలి

**-డిఎస్పి తిరుపతిరావు**

మహబూబాబాద్,డిసెంబర్2,ప్రభాతవార్త:



పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా విధులు నిర్వహించాలని డిఎస్పి తిరుపతిరావు అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖి చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును వచ్చిన పిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీషీటర్ల వివరాలు, రోడ్డుప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు తదితర వివరాలను పరిశీలించారు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసినట్లు తెలిపారు. ప్రజల పట్ల అధికారులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలన్నారు. సమస్యతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే పిర్యాదు దారులకు సమస్య పరిష్కారం అవుతుందని నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు. నిజాయతితో పనిచేయాలన్నారు. పోలీస్‌శాఖ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. ఈ తనిఖీల్లో రూరల్ సిఐ సర్వయ్య, ఎస్సై దీపిక, సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలి

బయ్యారం,డిసెంబర్2,ప్రభాతవార్త: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని సివిల్ సప్లై డియం కృష్ణవేణి అన్నారు. సోమవారం మండలంలోని గంధంపల్లి రైతుసహాకర సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడువకుండా రైతులకు టార్పలిన్‌లు అందుబాటులో ఉంచాలన్నారు. వారి వెంట సిబ్బంది సిఈవో అనూష, వీరభద్రం, సతీష్, రైతులు ఉన్నారు.



## ఆరోగ్య ఉత్సవాల్లో పాల్గొన్న మానుకోట ఎమ్మెల్యే

మహబూబాబాద్,డిసెంబర్2,ప్రభాతవార్త:



ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నేడు హైద్రాబాద్‌లోని హెచ్‌ఎండిఏ గ్రౌండ్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య ఉత్సవాల్లో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 213నూతన 108, 104 అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం 16నర్సింగ్ కళాశాలలను, 28ప్రభుత్వ అనుబంధ హెల్త్‌కేర్ కాలేజిలను, 32ట్రాన్స్‌జెండర్ క్లీనిక్‌లను వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి ప్రారంభించారు. అదేవిదంగా వైద్య ఆరోగ్యశాఖలో ఎంపికైన 442మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్‌లతో పాటు 24మంది ఫుడ్ సెఫ్టీ అధికారులకు నియామక పత్రాలు అందజేశారు.

## టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్2,ప్రభాతవార్త:





మహబూబాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా ఎ.మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎస్.కె యాకుబ్, ఉపాధ్యక్షులుగా ఎన్.స్వప్న, నామ వెంకటేశ్వర్లు, కోశాధికారిగా కె.నాగమల్లయ్య, కార్యదర్శులుగా డి.రమేష్, భద్రునాయక్, వివేక్, మంజుల, నర్సింహరావు, హుస్సేన్, జనార్ధనాచారి, మంజుల, రమేష్, హరి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా సంజీవలను ఎన్నుకున్నారు. ఎన్నికల అదికారిగా రాష్ట్ర కార్యదర్శి కె.సోమశేఖర్, పరిశీలకులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డిలు వ్యవహరించారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం నిబందనలకు లోబడి అంకితభావంతో పనిచేసి సంఘం బలోపేతానికి కృషిచేస్తామని అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## భారతవికాస్ పరిషత్ ఆధ్వర్యంలో లాప్‌లాప్ వితరణ

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్2,ప్రభాతవార్త:



భారత వికాస్ పరిషత్ మహబూబాబాద్ శాఖ ఆధ్వర్యంలో పేద విద్యార్థిని పి.హర్షితకు ఉచితంగా లాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రిన్సిపల్ పొక్కుల సదానందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారత వికాస్ పరిషత్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, వివి నాగేందర్, ప్రభాకర్‌రెడ్డి, జయప్రకాష్‌లు విద్యార్థినికి లాప్‌టాప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అద్యాపక బృందం, అద్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఆహార భద్రతా కమిటీలు ఏర్పాటు చేయాలి

**-మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌నాయక్**

బయ్యారం,డిసెంబర్2,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ, గిరిజన, రెసిడెన్షియల్ పాఠశాలల్లో భోజన విషయంలో అపరిశుభ్రత లేకుండా చూసేందుకు అబ్జర్వేషన్ కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు బయ్యారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌నాయక్ తెలిపారు. సోమవారం స్థానిక రైతువేధికలో ఎంఈవో దేవేంద్రచారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు ఇచ్చే ఆహారంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వారి ఆరోగ్యాన్ని కాపాడుతూ విద్యను అందించాలని కోరారు. ప్రతి పాఠశాలలో ఒ కమిటీని ఏర్పాటు చేసుకొని ఎప్పటికప్పుడు వంటలో రుచిని, నాణ్యతను పరిశీలించాలన్నారు. పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి లోటు జరిగినా ఫుడ్ సెఫ్టి కమిటీ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కమిటీలో తహశీల్దారు, ఎంపిడివో, ప్రాథమిక వైద్యాధికారి, విద్యాశాఖ అధికారి తనిఖీలు చేయాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయలక్ష్మి, తహశీల్దారు విజయ, పాఠశాలల ప్రధానోపాద్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేటీఆర్ కాలనీకి రహదారి సౌకర్యం కల్పించాలి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్2,ప్రభాతవార్త: మున్సిపాలిటి పరిధిలోని కేటీఆర్ కాలనీకి రహదారి సౌకర్యం కల్పించాలని ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య కోరారు. సోమవారం సంబందిత వినతిపత్రాన్ని తహశీల్దారుకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలో ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ కులాలకు చెందిన 150కుటుంబాలు ఉన్నాయని కాలనీకి సిసిరోడ్డు, వీదిలైట్లు, మీషన్‌భగీరథ నీటి సౌకర్యం కల్పించాలన్నారు. కాలనీ నుండి పట్టణానికి వెళ్లాలంటే సరైన రోడ్డు సౌకర్యం లేదని వెంటనే రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పులి శ్రీను, రాధ, కుక్కల సుధ, దేవి, ఉపేందర్, వీరన్న, సాంబయ్య, జయ, సంధ్య, రమా, మాధవి, సరస్వతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# రోటరీక్లబ్‌చే పుస్తకాల పంపిణీ

ఇనుగుర్తి,డిసెంబర్ 2, ప్రభాతవార్త



వరంగల్ రోటరీక్లబ్‌కు చెందిన యుఎస్ఏలో నివాసం ఉంటున్న వాగ్దేవి రాంగోపాల్‌చే అందచేయబడిన 10వ తరగతి విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను సోమవారం మండలంలోని కోమటిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఎచ్ఎం జ్యోతి మాట్లాడుతూ.... విద్యార్థులకు 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించడానికి ఈ పుస్తకాలు ఎంతో సహాయపడ్డాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు బలరాం, గోలి శ్రీనివాస్‌రెడ్డి, ఇల్లెందుల నరేందర్, నల్ల రంగయ్య, పిఈటి ఎల్పుకొండ మధూకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్నకు బెస్ట్ సర్వీస్ అవార్డు

మరిపెడ,డిసెంబర్2,ప్రభాతవార్త:



మరిపెడ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన గర్రెపల్లి వెంకన్న బెస్ట్ సర్వీసన అవార్డును వాసవి క్లబ్ గవర్నర్ గంప సాంబమూర్తి చేతుల మీదుగా సోమవారం అందుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి వారు ఈ అవార్డు ప్రధానం చేశారన్నారు. రాబోయే రోజుల్లో మధ్యతరగతి, పేద ప్రజలకు సేవచేయడానికి కృషిచేస్తానన్నారు.

# కుష్టువ్యాధి నిర్మూలనే ధ్యేయం

మరిపెడ,డిసెంబర్2,ప్రభాతవార్త:



కుష్టువ్యాధి నిర్మూలన కోసం వైద్య సిబ్బందికి ప్రజలు సహకరించాలని అప్పుడే సంపూర్ణ కృషి వ్యాధి నివారణ సాధ్యమవుతుందని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ జి.రవి అన్నారు. సోమవారం మండలంలోని పురుషోత్తమాయగూడెం ఏఎన్ఎం, ఆశా వర్కర్లు చేపట్టిన కుష్టువ్యాధిగ్రస్తులను గుర్తించే ఇంటింటి సర్వేను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి నుండి ఈ నెల 15వరకు వైద్య సిబ్బంది ఉదయం 6నుండి 9వరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తామన్నారు. కుష్టువ్యాధి చర్మానికి నరాలకు సోకుతుందని తెలిపారు. కుష్టువ్యాధి మచ్చలు సహజ చర్మపు రంగు కంటే తక్కువ లేదా ఎరుపు లేదా రాగి రంగు కలిగి ఉంటాయన్నారు. కుష్టువ్యాధి వంశపారం పర్యంగా రాదని అన్నారు. కుష్టువ్యాధి యండిటితో 6నెలల నుండి 12నెలల్లో సంపూర్ణంగా నయం అవుతుందని అన్నారు. ప్రారంభదశలో గుర్తించి చికిత్స అందిస్తే అంగవైకల్యానికి దారి తీయదన్నారు. ఈ వ్యాధి చికిత్స ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు. సూపర్‌వైజర్ సుదర్శన్, ఆచార్యులు, ఏఎన్ఎం పద్మ, ఆశాలు పాల్గొన్నారు.

# బ్రిడ్జి మరామత్తులు చేపట్టాలి

మరిపెడ,డిసెంబర్2,ప్రభాతవార్త:

మండలంలోని పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ప్రజలకు అందుబాటులోకి తేవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పురుషోత్తమాయగూడెం బ్రిడ్జిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇరువైపుల రోడ్డు ధ్వంసం అయి మూడునెలలు అవుతున్నా మరామత్తు పనులు చేపట్టకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బ్రిడ్జిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తక్షణమే బ్రిడ్జికి రోడ్డుకు ఇరువైపులా మరామత్తు పనులు చేయించాలన్నారు. రాజశేఖర్, రమేష్, వీరయ్య, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్య దళారుల నుండి రైతులను కాపాడాలి

మరిపెడ,డిసెంబర్2,ప్రభాతవార్త:



మధ్య దళారుల నుండి రైతులను కాపాడాని సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని నీలికుర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ వరిపంటను దళారులు చేలల్లోనే రైతులకు మాయమాటలు చెప్పి కొనుగోలు చేస్తున్నారన్నారు. అమాయక ప్రజలను ఆసరా చేసుకొని రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ 6నుండి 7కేజీల తరుగు తీస్తూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. వ్యాపారులు దళారులు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఫ్యాక్స్ సెంటర్‌కు తెప్పించుకొని వాటిని బినామి రైతుల పేరు మీద నమోదు చేస్తూ మద్దతు ధర, బోనస్ పొందుతున్నారని ఆరోపించారు. ముందస్తుగా ఎటువంటి టోకెన్స్, ట్రక్‌షీట్, లైవ్ లోకేషన్ లేకుండా లారీలను లోడ్ చేస్తున్నారన్నారు. ఇట్టి దళారిని ఫ్యాక్స్ నిర్వహణ బాధ్యతల నుండి తొలగించి ఫ్యాక్స్ ఉద్యోగ అధికారి బాధ్యతలు తీసుకొని రైతులకు మేలు చేయాలన్నారు. లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముక్కొంటి సాయిచరణ్, రైతులు బాల శ్రీను, నరేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ సాధించిన జాటోతురామన్న నాయక్

దేవరుప్పుల, డిసెంబరు2 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలంలోని పడమటి తండాకు చెందిన జాటోతు బిచ్యా-హస్లీ దంపతుల కుమారుడు జాటోతు రామన్న నాయక్ బాల్యం నుంచి ఉన్నత విద్యవరకు ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదివాడు. ఉన్నత చదువులకై పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ కెమిస్ట్రీ పూర్తిచేసి డాక్టరేట్ సాధించాలనే ఒక విజయ సంకల్పంతో ఓయూలో రసాయన విభాగంలో చేరారు. డాక్టర్ కె.శివకుమార్ ఆధ్వర్యంలో రసాయన శాస్త్రం అనే అంశంపై పరిశోధనలు పూర్తిచేసి డాక్టరేట్ పట్టా పొందారు. రామన్న నాయకన చేసిన పరిశోధనలు విజయవంతంగా ముగిసినందుకు గాను ఓయూ వారు డాక్టరేట్ పట్టాను అందించారు. రామన్న నాయక్ తల్లిదండ్రులు దినసరి కూలీలుగా పనిచేస్తూ తన కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చదివించారు. ఈసందర్భంగా తనను ప్రోత్సహించిన తన తల్లిదండ్రులకు తన సతీమణి హరితకు చిన్ననాటి స్నేహితులకు బంధుమిత్రులకు, గ్రామ వాసులకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. పేదరికాన్ని జయించి డాక్టరేట్ పొందడంపట్ల గ్రామస్తులు, బంధుమిత్రులు రామన్న నాయక్‌ను అభినందించారు.

# ఈనెల 17న జప్తుచేసిన వాహనాల వేలంపాట

జనగామ టౌన్, డిసెంబరు2 ప్రభాతవార్త :

జనగామ రవాణా శాఖా జప్తు చేసిన వాహనాలను ఈనెల 17వ తేదీన బహిరంగ వేలం వేయనున్నట్లు జనగామ రవాణాశాఖ అధికారి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రవాణాశాఖా జప్తుచేసిన వాహనాలు రెండు మోటార్ సైకిళ్లు, 58ఆటోరిక్షా గూడ్స్, 13మ్యాక్సీ క్యాబ్స్, 2మోటార్ క్యాబ్స్, 5ఐఎంవి గూడ్స్, ప్రైవేటు సర్వీస్ వెహికిల్ 1, కాంట్రాక్టు క్యారేజీ 1 ఉన్నాయని, వాటిని ఈనెల 17వ తేదీన వేలంలో అమ్మివేయుటకు నిర్ణయించడమైందన్నారు. వేలంలో పాల్గొనే వారు ధరావత్తు సొమ్ము ముందుగా చెల్లించి వేలంలో పాల్గొనాల్సి ఉంటుందని, పై వాహనములను చూడదలచిన వారు రోడ్ రవాణా సంస్థ జనగామ డిపో యందు చూసుకోవాలని తెలియచేశారు. బహిరంగ వేలంలో పాల్గొనే వ్యక్తులు రూ.500 చొప్పున ధరావత్ చెల్లించాలని, వేలం పూర్తయిన తరువాత ఎవరి పేర వాహనాలు నిర్ణయించబడునో ఆ వ్యక్తి 50శాతం సొమ్మును వేలంరోజు వెంటనే చెల్లించాలని, అనుకున్న వాహనము విలువ రాని యెడల ఇట్టి బహిరంగ వేలమును రద్దు చేయబడును అని, మిగతా సొమ్ము వేలం వేయబడిన తేదీ నుంచి ఏడురోజులలో జీఎస్‌టీతో చెల్లించాలన్నారు. ధరావత్ సొమ్ము మిగిలిన వ్యక్తులకు అదేరోజు తిరిగి ఇవ్వబడును అని, ఆర్‌టీసీ పార్కింగ్ చార్జెస్ రూ.750 లు ప్రతీ వాహనమకు చెల్లించాలని ఈసందర్భంగా సూచించారు.

# తొర్రూరు వార్త

# ప్రభుత్వం డిమాండ్లను నెరవేర్చాలి

నర్సింహులపేట,డిసెంబర్ 2, ప్రభాతవార్త



విద్యా, వైద్యం, భూమి, ఇండ్లు, బిసి, ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇవ్వాలని ధర్మసమాజ్‌పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము ఎల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో అపార్టీ ఆధ్వర్యంలో రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ధర్మసమాజ్‌పార్టీ వ్యవస్థాపకులు విశారాధన్ మహారాజ్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో రిలే నిరాహారదీక్షలు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులుఎ రాపాక సుధాకర్, పడమటిగూడెం గ్రామ అధ్యక్షులు రాజేష్, చిదిమల్ల ఆనంద్, ఇస్సంపల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే రుణమాఫీ అమలు చేయాలి

నర్సింహులపేట,డిసెంబర్ 2, ప్రభాతవార్త




ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ మండలంలోని 50%మంది రైతులకు అందనిద్రాక్షగానే మిగిలిందని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్ అన్నారు. రుణమాఫీ కానీ రైతులతోటి మండల కేంద్రంలోని రైతు వేదికవద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సంబంధిత శాఖల నిర్లక్ష్యం వల్లనే అర్హత కలిగి ఉన్నప్పటికి రుణమాఫీ శాపంగా మారిందని ప్రభుత్వం ప్రకటించిన నాల్గు విడుతల్లో రూ.2లక్షలలోపు ఉన్న 50% మందికి రుణమాఫీ కాలేదన్నారు. రూ.2లక్షలకు పైగా ఉన్న రుణాన్ని బ్యాంక్‌లో చెల్లిస్తే రుణమాఫీ వర్తిస్తుందని మాయమాటలు చెప్పి, అమాయకమైన రైతులతో నగదు మొత్తాన్ని జమచేయించుకుని బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యంతో రుణమాఫీ చేయలేదన్నారు. బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం వలన ఒక్కరి ఖాతకు మరొకరి ఆధార్‌నెంబర్‌ను లింక్ చేయడం వంటి సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి తప్పులను సవరించి రైతులకు రుణమాఫీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని, లేనియెడల రైతులతో ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు బయ మహేష్, రమేష్, సిరి నాయక్, అశోక్‌రెడ్డి, ఐలయ్య, ఈర్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్యశిభిరంను సద్వినియోగం చేసుకోండి

నెల్లికుదురు,డిసెంబర్ 2, ప్రభాతవార్త

ప్రగతిసేవా సంస్థ ఆధ్వర్యంలో నేడు మండల కేంద్రం నెల్లికుదురులోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో రుద్రమదేవి లయిన్సుక్లబ్‌చే ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించే ఉచిత మెగా ఆరోగ్యశిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రగతిసేవా సమితి నెల్లికుదురు బాధ్యులు చెదుపాక వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....ఆరోగ్య శిభిరంలో అనుభవజ్ఞులైన వరంగల్, హన్మకొండలోని హజర, శరత్ అస్పత్రులకు చెందిన డాక్టర్లచే ఈసిజి, కండ్ల పరీక్షలు, కాళ్ళు, నడుము కీళ్ళ నొప్పులు వంటి వ్యాధులకు ఉచితంగా పరీక్షల చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా పోలి పాడ్యమి వేడుక

## అమ్మవారికి ఒడిబియ్యం నింపిన భక్తులు

## శివాలయంలో భక్తుల రద్దీ

*గూడూరు, డిసెంబర్ 2, (ప్రభాతవార్త)*



గూడూరులో సోమవారం పోలి పాడ్యమి వేడుక భక్తులు ఘనంగా జరుపుకున్నారు. పవిత్ర కార్తీకమాసం ముగింపు సందర్భంగా అమావాస్య తర్వాత వచ్చే పాడ్యమిని పోలి పాడ్యమిగా జరుపుకుంటారు. కార్తీకమాసమంతా భక్తి శ్రద్ధలతో దీపాలు వెలిగించిన భక్తులు పాడ్యమి రోజు కూడా దీపాలు వెలిగించి నదుల్లో, వాగుల్లో వదిలితే భగవదానుగ్రహం పొందుతారని పెద్దలు చెపుతారు. పోలి పాడ్యమి సందర్భంగా సోమవారం వేకువజామున్నే పట్టణ శివారులోని పాకాలవాగుకు వెళ్లిన భక్తులు అక్కడ దీపాలు వెలిగించి వాగులో వదిలారు. శివయ్యకు పూజలు జరిపారు. అదేరోజు స్థానిక సనాతన శివాలయంలో కూడా పోలి పాడ్యమి సందడి నెలకొంది. ఆలయంలో ఏకశిలపై కొలువదీరి ఉన్న శివపార్వతులకు పట్టు వస్త్రాలతో అలంకరణ చేసి మంగళహారతి పట్టారు. మరో గర్భగుడిలో ఉన్న శివలింగానికి పంచామృతాభిషేకం నిర్వహించి పంచనాద హారతి పట్టారు. ఆలయానికి తరలివచ్చిన మహిళా భక్తులు మంగళకరంగా ఉన్న ఆదిదేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కొందరు భక్తులు ముప్పయి వత్తులతో దీపాలు వెలిగించగా మరికొందరు భక్తులు అర్చకులకు దీప దానం చేసారు. ఆలయంలో పూజలు, అభిషేకాల అనంతరం అమ్మవారికి ఒడిబియ్యం నింపి సారె సమర్పించారు. కార్తీకమాసమంతా ప్రతి రోజు రాత్రి ఆలయంలోని ధ్వజస్తంభంపై ఆవిష్కరించిన ఆకాశదీపాన్ని ఆ మాసం ముగింపు సందర్భంగా సోమవారం ఉదయం దానిని ఉపసంహరించారు.




# టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా రమేష్

*గూడూరు, డిసెంబర్ 2, (ప్రభాతవార్త)*



టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా మండలంలోని అయోధ్యాపురం హై స్కూల్‌కు చెందిన గణిత ఉపాధ్యాయుడు ధనసరి రమేష్ ఎన్నికయ్యారు. జిల్లాలోని కురవి మండలంలో జరిగిన టిఎస్‌యుటిఎఫ్ జిల్లా మహాసభలో రమేష్ నియామకాన్ని ప్రకటించినట్లు ఆ సంఘం మండలశాఖ అధ్యక్షుడు దబ్బకట్ల రమేష్ తెలిపారు. జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రమేష్‌కు మండలశాఖ పక్షాన శుభాకాంక్షలు అందజేస్తున్నట్లు మండల అధ్యక్షుడు తెలిపారు.

# ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం

*గూడూరు, డిసెంబర్ 2, (ప్రభాతవార్త)*

గూడూరులోని గిరిజన బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో సోమవారం అయోధ్యాపురం పిహెచ్‌సి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. వాతావరణ మార్పుల వల్ల వస్తున్న చిన్నచిన్న జబ్బులతో బాధపడుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. ఆశ్రమ పాఠశాలకు చెందిన 36 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఒకరిని జ్వర పీడితుడిగా గుర్తించి అతనికి మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహించినట్లు పిహెచ్‌సి వైద్యాధికారిణి యమున తెలిపారు. మిగిలిన విద్యార్థులు దురద, జలుబు, దగ్గు వంటి వాటితో బాధపడుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. శిబిర నిర్వహణ సందర్భంగా విద్యార్థులను సమావేశ పరచి వ్యాధుల నివారణ పట్ల వారికి అవగాహన కలిగించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను, అనారోగ్యం బారిన పడకుండా వ్యవహరించాల్సిన తీరును వైద్యాధికారిణి విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆశ్రమ పాఠశాలకు చెందిన కిచెన్‌ను, స్టోర్ రూం, డార్మెటరీ హాల్స్, మరుగుదొడ్లను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో పల్లెదవాఖాన వైద్యురాలు ప్రతిభ, పాఠశాల హెచ్ఎం ఈసం సుధాకర్, వార్డెన్ సురేందర్, హెచ్ఇఒ లోక్యానాయక్, సూపర్‌వైజర్ గణేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# విరిగిన విద్యుత్ పోల్

# సరఫరాకు అంతరాయం

*గూడూరు, డిసెంబర్ 2, (ప్రభాతవార్త)*

హార్వెస్టర్‌ను తరలిస్తున్న ఓ వాహనం విద్యుత్‌పోల్‌ను ఢీకొట్టగా అది విరిగిపోయి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన సంఘటన సోమవారం రాత్రి జరిగింది. పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో సోమవారం రాత్రి 7 గంటల సమయంలో శివారు పొలాల నుండి హార్వెస్టర్‌ను తరలిస్తున్న ఓ వాహనం ప్రమాదవశాత్తు విద్యుత్‌పోల్‌ను ఢీకొట్టడంతో వైర్లు తెగిపడ్డాయి. దీంతో పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కాగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టిన విద్యుత్ సిబ్బంది గంట సేపట్లో పట్టణంలోని కొంత భాగానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించగలిగారు. కాగా విరిగిన పోల్ స్థానంలో వైర్లు లాగడానికి పక్కనే ఉన్న మరో స్థంభాన్ని ప్రత్యామ్నాయంగా ఉపయోగించే పనిలోకి దిగడంతో చంద్రుగూడెం ఎస్సీ కాలనీ ప్రాంతం కొన్ని గంటల పాటు అంధకారంలో ఉండిపోయింది.

# 'గూడూరులో సెంటర్ లైటింగ్ వెలుగులు

## కాంగ్రెస్ నాయకుడి చొరవతో పనులు

*గూడూరు, డిసెంబర్ 2, (ప్రభాతవార్త)*



ఇంతకాలంగా గూడూరులో అలంకార ప్రాయంగా ఉండిపోయిన సెంటర్ లైటింగ్ వ్యవస్థ ఎట్టకేలకు ఉపయోగంలోకి వచ్చింది. అయితే డిపార్ట్‌మెంట్ పరంగా కాకుండా ఓ రాజకీయ నాయకుడి చొరవతో సెంటర్ లైటింగ్ వెలుగులు విరజిమ్ముతున్నాయి. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా గూడూరులో సెంటర్‌లైటింగ్‌కు కూడా ఏర్పాట్లు చేసారు. రోడ్డు మధ్యలో నిర్మించిన డివైడర్లలో అటు నర్సంపేట రోడ్డులోని పెట్రోల్‌బంక్ నుండి ఇటు మహబూబాబాద్ రోడ్డులోని తహసిల్ కార్యాలయం వరకు సుమారు 30కి పైగా పోల్స్ నాటి విద్యుత్ లైట్లు అమర్చి వదిలేసారు. . ఈ సందర్భంగా తాత్కాలిక కనెక్షన్‌తో సెంటర్ లైటింగ్ కూడా ఉపయోగంలోకి తెచ్చారు. తొలిసారి సెంటర్ లైటింగ్ వెలుగులు చూసిన పట్టణవాసులు అప్పట్లో మురిసిపోయారు. అయితే ఈ విద్యుత్ దీపాల అలంకరణ దీపావళి పర్వదినం తర్వాత ఉత్సవాల నిర్వాహకులు తీసివేయడంతో సెంటర్ లైటింగ్ సిస్టం కూడా ఆగిపోయింది. అప్పుడు కానీ స్థానికులకు దానిపై దృష్టి పడలేదు. సెంటర్ లైటింగ్‌ను ఎలాగైనా ప్రారంభించాలని అధికార పార్టీ నాయకుల్లో కొందరు ఈ దిశగా విద్యుత్, ఎన్‌హెచ్ అధికారులతో మంతనాలు జరిపారు. అయితే కేబుల్ వైరు కొనాల్సి ఉంటుందని, ఇది కొంత ఖర్చుతో కూడుకున్న పని అని వారు తేల్చి చెప్పడంతో కొంత గ్యాప్ వచ్చింది. కాగా మాజీ ప్రజాప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలునాయక్ ఒకడుగు ముందుకేసి సెంటర్ లైటింగ్ ప్రారంభించే విషయంలో చొరవ చూపాడు. తన స్వంత ఖర్చుతో కేబుల్ వైరు కొని సెంటర్ లైటింగ్ ఏర్పాటుకు వారం రోజులుగా ప్రయత్నాలు ప్రారంభించి సోమవారం రాత్రి కల్లా పూర్తి స్థాయిలో సెంటర్ లైటింగ్ వెలుగులు విరజిమ్మేలా చేసారు. అయితే సదరు సెంటర్ లైటింగ్ కాంట్రాక్టర్ తొలుత ఈ వ్యవహారంపై కొంత అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ ఏం జరిగిందో తెలియదు కానీ లైట్లు మాత్రం పూర్తి స్థాయిలో వెలుగుతున్నాయి. దీంతో చాలా రోజులుగా ఎదురు చూస్తున్న సెంటర్‌లైటింగ్ వ్యవస్థ అమలులోకి రావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# బస్టాండ్ భవనానికి విద్యుద్దీపాల అలంకరణ

*గూడూరు, డిసెంబర్ 2, (ప్రభాతవార్త)*



గూడూరు బస్టాండ్ భవనం సోమవారం రాత్రి రంగురంగుల విద్యుద్దీపాల వెలుగులో మెరిసిపోయింది. ఉన్నఫళంగా భవనానికి కలర్‌బల్బులు తగిల్చిందంతో ప్రయాణీకులకు కొంత ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆ తర్వాత అసలు విషయం తెలిసింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదికాలం పూర్తి చేసుకున్న సందర్భంగా రెండు రోజులుగా విజయోత్సవ సంబురాలు జరుపుకుంటున్న విషయం మనకు తెలిసిందే. కాగా ఆర్టీసీ వారు కూడా ఇందులో భాగస్వాములవుతున్నారు. ఇందులో భాగంగా బస్టాండ్ భవనాలను విద్యుద్దీపాలతో అలంకరించే పనికి శ్రీకారం చుట్టారు. నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి ఈ విషయం వెల్లడించారు. ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉండే బస్టాండ్ ప్రాంగణాలను విద్యుద్దీపాలతో అలంకరిస్తున్నామని, ఇందులో భాగంగా నర్సంపేట బస్టాండ్‌ను, తమ పరిధిలో ఉన్న గూడూరు బస్టాండ్‌ను కూడా సోమవారం రాత్రి రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించినట్లు డిఎం తెలిపారు.

# రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలకు అఫ్రా

*కేసముద్రం, డిసెంబర్ 2, (ప్రభాతవార్త)*



ప్రజాపాలన విజయోత్సవాలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలకు కేసముద్రం హైస్కూల్ విద్యార్థిని మహమ్మద్ అఫ్రా ఎంపికయ్యారు. మండలస్థాయిలో టాపర్‌గా నిలిచి జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొన్న అఫ్రా అక్కడ కూడా తన ప్రతిభను ప్రదర్శించి ప్రథమ బహుమతి సాధించింది. ఈ క్రమంలో ఈనెల 3న హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో అఫ్రా పాల్గొననుందని హెచ్ఎం బందెల రాజు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం రాష్ట్రస్థాయికి ఎంపికైన బాలికలను, గైడ్ టీచర్‌ను అభినందించారు.

# విద్యార్థులకు ఆల్ఇన్‌వన్ బుక్కుల పంపిణీ

*కేసముద్రం, డిసెంబర్ 2, (ప్రభాతవార్త)*



మండలంలోని కోమటిపల్లి ఉన్నతపాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వరంగల్ రోటరీక్లబ్‌వారి ఆధ్వర్యంలో సోమవారం ఆల్ఇన్‌వన్ బుక్కులు పంపిణీ చేసారు, ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం జ్యోతి మాట్లాడుతూ ఎన్ఆర్ఐలు ఆత్మకూరి వాగ్దేవి రాంగోపాల్‌ల సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ వారు ఈ పుస్తకాలను అందజేసారని, వార్షిక పరీక్షలకు ఎంతగానో ఉపయోగపడే ఈ పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పుస్తకాలు పంపిణీ చేసేందుకు క్లబ్‌వారు ముందుకు రావడానికి చొరవ చూపిన ఉపాధ్యాయిలుకు ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలరాం, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్, రంగయ్య, మాధవ్, దయాకర్, మధుకర్ పాల్గొన్నారు.

# బావిలో పడి బాలిక మృతి

*కేసముద్రం, డిసెంబర్ 2, (ప్రభాతవార్త)*

ప్రమాదవశాత్తు వ్యవసాయబావిలో పడి ఓ బాలిక మృతి చెందిన సంఘటన మండలంలోని బేరువాడ శివారు బోడసంద్యాతండాలో సోమవారం జరిగింది. కేసముద్రం ఎస్ఐ మురళీధర్‌రాజు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. బోడసంద్యాత ండాకు చెందిన బోడ దేవి, లాల్యాల కూతురు శ్రావణి (14) తమ ఇంటి సమీపంలో ఉన్న వ్యవసాయబావి వద్దకు వెళ్లిన క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి అందులో పడిపోయింది. ఎవరు చూసేవారు లేక ఆమెను కాపాడలేకపోవడంతో ఆమె మృతి చెందింది. కాగా తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ మురళీధర్‌రాజు తెలిపారు.

# సేవాభావం పెంపొందించుకోవాలి

*కేసముద్రం, డిసెంబర్ 2, (ప్రభాతవార్త)*



ప్రతి ఒక్కరు సేవాభావం పెంపొందించుకోవాలని స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య అన్నారు. మండలంలోని తాళ్లపూసపల్లి ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆ పాఠశాల ఉపాధ్యాయుడు వీరస్వామి శిష్యుడైన హుస్నాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త దారావత్ తిరుపతి ఆధ్వర్యంలో 25 మంది ఎస్ఎస్‌సి విద్యార్థులకు ఆల్ఇన్‌వన్ పుస్తకాలను అందజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం వాటిని విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. తిరుపతిని అభినందించిన హెచ్ఎం ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రమేష్, శ్రీను, భాస్కర్,రాజు, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

# ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



మహబూబాబాద్,డిసెంబర్2,ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని అన్నారు. సోమవారం వివిధ సమస్యలపై 104ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అందులో నెల్లికుదురు మండలం కొత్తపల్లి గ్రామంకు చెందిన బొల్లంపల్లి వెంకన్న తన భూమి వేరే వ్యక్తి పేరుపై ఉందని తన పేరు మీదకు మార్చి ఇవ్వాలని ధరఖాస్తు చేశారు. నర్సింహులపేట మండలం బొడకతండా వాసులు తమకు అంగన్వాడి టీచర్‌ను నియమించాల్సిందిగా ధరఖాస్తు చేశారు. మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామానికి చెందిన తన భూమి తప్పుగా నమోదు అయిందని సరిచేయాలని ధరఖాస్తు చేశారన్నారు. ఈ ప్రజావాణిలో జెడ్పిసీఈవో పురుషోత్తం, డిఆర్డివో మధుసూదనరాజు, సిపిఓ సుబ్బారావు, ఎడి సర్వే ల్యాండ్ నర్సింహమూర్తి, ఆర్ అండ్ బి ఈఈ బీమ్లానాయక్, డిహెచ్ఓ మరియన్న, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, డిపిఓ హరిప్రసాద్, డిఎఓ విజయ నిర్మల, డాక్టర్ కిరణ్‌కుమార్, ఎడి మైనింగ్ వెంకటరమణ, డిఎఫ్ఓ వీరన్న, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కిరణ్, సిడిపిఓ శిరీష, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు మదన్‌గోపాల్, భద్రకాళి, బాలకృష్ణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తృణధాన్యాల ఆహారం ఆరోగ్యానికి మేలు చేస్తుంది

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి
తృణ ధాన్యాలతో కూడిన ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, మారుతున్న జీవనశైలిలో తృణ ధాన్యాల వినియోగం కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో చెల్పూర్ మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన తృణ ధాన్యాల కౌంటర్‌ను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్‌వాడి కేంద్రాల్లో తృణ ధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఐడిఓసి కార్యాలయంలో అన్ని వేళల్లో కౌంటర్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. మిల్లెట్స్ (తృణ ధాన్యాలు) ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని వాటి వినియోగాన్ని ప్రజల్లో పెంపొందించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐడిఓసిలో నిర్వహిస్తున్నఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా మిల్లెట్స్ తో కూడిన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తృణ ధాన్యాల వినియోగం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవడం సులభమవుతుందని కలెక్టర్ వివరించారు.

# అట్టహాసంగా జరిగిన ప్రజా పాలన విజయోత్సవాలు

## ఆకట్టుకున్న నృత్య కళారూప ప్రదర్శనలు హాజరైన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్
ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమానికి పాటు పడుతూ సమర్థవంతంగా అమలు చేస్తున్న పథకాలను తమ కళారూపాల ద్వారా అద్భుతంగా వివరిస్తూ ఆలేఖ్య పుంజాలా బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం ఖిలా వరంగల్ లోని మధ్య కోట కీర్తితోరణాల ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, తెలంగాణ రాష్ట్ర నృత్య నాటక అకాడమీ కార్యదర్శి మనోహర్ ముఖ్య అతిథులుగా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు బోసువర్ణ సురేష్, ఉమా దామోదర్ యాదవ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. సాయంత్రం వేళ ఆహ్లాదకరమైన వాతావరణంలో తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొ. ఆలేఖ్య పుంజాలా బృందం ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ అద్భుతంగా నృత్య రూపక కళా ప్రదర్శనలతో సాగిన కళాయాత్రప్రదర్శనలో సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలు ,.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటుతూ ప్రభుత్వ సంక్షేమ పాలనను ఆవిష్కరింప జేస్తూ వివరించిన తీరు వీక్షకులను ఆకట్టుకున్నాయి. అంతకుముందు వరంగల్ జిల్లా సాంస్కృతిక సారథి కళకారులు ఆలపించిన పాటలు, నృత్యాలు ప్రజాపాలన విశిష్టత చాటాయి. వివిధ ప్రదర్శనలతో మధ్యకోట కీర్తి తోరణం ప్రాంగణమంతా సందడిగా మారింది. ఈ



కార్యక్రమంలో డిపిఆర్ ఆయూబ్ అలీ, డీఈఓ జ్ఞానేశ్వర్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, తహసీల్దార్ నాగేశ్వర్ రావు, పలువురు కళాకారులు, కళాభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణీ అర్జీలకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలి



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
ప్రజావాణీలో వివిధ సమస్యలతో ప్రజలనుంచి వచ్చిన ఆర్జీలను పరిష్కరించేందుకు ఆయా శాఖలకు చెందిన సంబంధిత అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్‌హాల్‌లో నిర్వహించిన ప్రజా వాణిలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్నలతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు అందించి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీల పరిష్కారంలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ధరణి పెండింగ్ దరఖాస్తులను కూడా సత్వరమే పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణీ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డిప్యూటీ జడ్పీ సీఈవో సరిత, డీఆర్‌డీవో వసంత, డీఏఓ రామారావునాయక్, డీపీవో స్వరూప, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పునరుత్పాదక శక్తి ఎంతో అవసరం

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్2,ప్రభాతవార్త:



విద్యార్థులకు పునరుత్పాదక శక్తి ఎంతో అవసరమని దాని అభివృద్ధిపై అవగాహన పెంచుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పునరుత్పాకశక్తి వనరులపై జిల్లాస్థాయి వ్యసరచన పోటీలు నిర్వహించగా గెలుపొందిన ఎం.డి ఆఫ్రా నీకత్, డి.అనిల్, టి.వైష్ణవిలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పునరుత్పాదక వనరుల ద్వారా స్వచ్ఛమైన శక్తిని ఉత్పత్తి చేయడం, తద్వారా పర్యావరణం రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు ప్రత్యమ్నాయ ఇందన వనరులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ చంద్రశేఖర్ ఆజాద్, డాక్టర్ గురునాథరావు, ఎంఈవో వెంకటేశ్వరరావు, ప్రధాన ఉపాధ్యాయులు సిరి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్చువల్ విధానంలో ట్రాన్స్‌జెండర్ క్లీనిక్ ప్రారంభం

మహబూబాబాద్,డిసెంబర్2,ప్రభాతవార్త:




ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైద్రాబాద్‌లోని హెచ్ఎండిఏ గ్రౌండ్ నుండి వర్చువల్ విధానంలో ట్రాన్స్‌జెండర్ క్లీనిక్‌ను ప్రారంభించారు. మహబూబాబాద్‌లోని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో డియంహెచ్‌వో మురళిధర్, ఆర్.ఎం.ఓ జగదీశ్వర్, డిప్యూటి డెమో ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేరట్ కెవి రాజు, డిడియం రాజ్‌కుమార్, డిపిహెచ్‌ఎన్‌వో మంగమ్మ, వైద్యబృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు మాధవపురం విద్యార్థుల ఎంపిక

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్2,ప్రభాతవార్త:
గత రెండు రోజులుగా జిల్లాకేంద్రంలోని స్థానిక అనంతారం మోడల్ స్కూల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో మాధవపురం పాఠశాల విద్యార్థి మల్లెబోయిన ఉదయ్‌కిరణ్ గణిత నమూనా సీనియర్ విభాగంలో సరూప త్రిభుజ నియమాలను ఉపయోగించి ఎత్తును కనుగొనుట అనే ప్రాజెక్టును గైడ్ టీచర్ పరమాత్మచారి పర్యవేక్షణలో ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణ విద్యార్థితో పాటు గైడ్ టీచర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం స్నేహలత, నాగయ్య, రమాదేవి, బాబురెడ్డి, సుజాత, సౌభాగ్య, హైమావతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఫుడ్ ఇన్స్ స్పెక్టర్ ను తొలగించాలని డివైఎఫ్ఐ వినతి

ప్రభాతవార్త సుబేదారి:

ప్రజల ఆరోగ్యాలను నాశనం చేస్తూ ప్రజలు తినే ఆహార పదార్థాల తయారీలో శుభ్రత పాటించకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని అనేకసార్లు హనుమకొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ అండ్ కంట్రోల్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేసిన, పట్టించుకోవడంలేదని, వారికి అండగా నిలబడుతూ వత్తాసు పలికే విధంగా వ్యవహరిస్తున్న ఫుడ్ సేఫ్టీ అండ్ కంట్రోల్ ఇన్స్ స్పెక్టర్ పై చర్యలు తీసుకొని, బదిలీ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి, జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ.వెంకట్ రెడ్డికి కు వినతిపత్రం అందజేశారు. హనుమకొండ నగరంలో హోటల్, బిర్యాని, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బేకరీలు ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదు. సీట్ హౌస్ ల వద్ద స్వీట్ తయారు చేసేవారు చేతులకు బ్లౌజులు పెట్టుకోవడం లేదని, రెండు చేతులతో లడ్డూలను తయారు చేస్తున్నారని, తయారుచేసిన స్వీట్ పై ఈగలు వాలడం దుమ్ము పడటం, వాటిలో బ్యాక్టీరియా చేరడం జరుగుతుంది, బాగా మరిగించిన ఆయిల్ లోనే సమోసాలు, పకోడీ,మిర్చీలు, కాల్చడం, మరిగించిన నూనెను మళ్లీ తెల్లారి వాడటం జరుగుతుంది.



ఇష్టానుసారంగా రేట్లు పెంచి అమ్ముతున్నారు. రోడ్లమీద జిలేబిలు తయారు అదే పద్ధతిలో జరుగుతుంది. నాలాల పక్కన మీద స్వీట్ హౌస్ నిర్వహణ చేయడం వల్ల అందులో ఉన్న దుర్గంధము ఈగలు దోమలు వాటి మీద చేరుతున్నాయి, బేకరీలలో నిలువ ఉంచిన పదార్థాలను కుళ్ళి పోయిన వాటిని అమ్ముతున్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కల్తీ నూనెను వాడుతూ ప్రజల అనారోగ్యానికి కారణం అవుతున్నారు, చికెన్,మటన్ సెంటర్లలో మిగిలిన వాటిని తక్కువ ధరకు బిర్యాని సెంటర్లకు పంపించడం వాటిని వండి ప్రజలకు పెడుతున్నారు. నగరంలోని ప్రజల ప్రాణలతో చెలగాటమాడుతున్న బిర్యాని, ఫాస్ట్ ఫుడ్, స్వీట్ హౌస్, బేకరీ లను తనిఖీలు నిర్వహించి, చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హనుమకొండ జిల్లా ఫుడ్ ఇన్స్ స్పెక్టర్ ను తొలగించాలని విజ్ఞప్తి చేశారు

## జిసిసి కొనుగోలు కేంద్రాలలో 300 గ్రాముల అదనపు తూకాలను అరికట్టాలి

కొత్తగూడ డిసెంబర్ 2 ప్రభాతవార్త :

కొత్తగూడ మండల కేంద్రంలోని ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అఖిలభారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్ ) ఈ సందర్భంగా మాట్లాడుతున్న సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్. జిసిసి ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్న కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం చెప్పిన లెక్కల కంటే అదనంగా 250 గ్రాములు ఎక్కువ కాంట పెట్టడాన్ని వెంటనే ఆపాలన్నారు. కొనుగోలు కేంద్రాలవద్ద పెట్టిన బ్యానర్లపై ఎన్ని కేజీలు కాంట వెయ్యాలి అనేది నిర్దిష్టంగా రాయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి తార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలన్నారు.ధాన్యం ఆరబెట్టడానికి ధాన్యం పోసుకోవడానికి సరిపడ స్థలం లను ఎంచుకొని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.కాంటాలు అయిన వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలి, లారీలను అందుబాటులో ఉంచాలి, సన్నధాన్యానికే కాకుండా




దొడ్డు రకం ధాన్యాన్ని కూడా 500 రూపాయల బోనస్ ను ఇవ్వాలి ఎలాంటి షరతులు లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి బోనస్ డబ్బులు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ నాయకులు యాదగిరి యుగంధర్, వెంకన్న, రాజమల్లు, శ్రీశైలం, రాయుడు ,దేవక్క, లక్ష్మయ్య, ధనలక్ష్మి,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పునరుత్పాదక వనరులే శక్తి వనరులు

కొత్తగూడ డిసెంబర్ 2 ప్రభాత వార్త :

ప్రజపాలన విజయోత్సవాలలో భాగంగా మొదటి రోజు మండల విద్యా శాఖ కొత్తగూడ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాధమికోన్నత పాఠశాలలో పునరుద్దరించబడిన శక్తి వనరులుఖీ అంశంపై వ్యాస రచన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల విద్యా శాఖ అధికారి గుమ్మడి లక్ష్మీ నారాయణ ముఖ్య అతిది గా హాజరై మాట్లాడుతూ భూమిపై సకల ప్రాణులకు జీవనాధారమైన పునరుత్పాదక శక్తి వనరులను కాపాడుకోనట్లయితే భవిష్యత్ తరాలకు తీరని నష్టం జరుగుతుందని అలాగే ప్రకృతిని కాపాడుకోవాలని తెలిపారు. అలాగే విజయోత్సవాల సందర్భంగా హాజరైన విద్యార్థులకు,నిర్వాహకులకు , ఉపాధ్యాయులు, సీ ఆర్పీలకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ పోటీలలో ప్రథమ బహుమతిని అక్షయ జడ్.పి.హెచ్.ఎస్ పొగుళ్లపల్లి, ద్వితీయ బహుమతి ని మధుప్రియ టి టి



డబ్ల్యూ ఆర్ ఎస్ గర్ల్స్ కొత్తగూడ, తృతీయ బహుమతి ని రీ.రితిక జడ్పిహెచ్ఎస్ ఎదుల్లపల్లిలు కైవసం చేసుకున్నారు. విజేతలకు బహుమతులు, పాల్గొన్నవారికి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బత్తులపెల్లి ప్రధానోపాధ్యాయులు సరియా, సుధాకర్, కృష్ణ మోహన్, దశరథం, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

గంగారం డిసెంబర్ 02ప్రభాతవా

కొనుగోలు కేంద్రాలలో రైతులు ఆరబోసిన వరి ధాన్యం వర్షానికి తడిసిన పంటలను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) గంగారం సంయుక్త మండలాల కమిటీ సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ల్యాదల్ల రాజు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం అకాల వర్షం కురవడంతో అనేక గ్రామాలలోని రైతుల వరి ధాన్యం తడిసి పాడైందని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. వెంటనే ప్రభుత్వం రైతుకు ధైర్యాన్ని ఇచ్చే విధంగా తడిసిన పంటను కూడా కొనుగోలు కేంద్రాలే తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా దొడ్డు ధాన్యానికి కూడా 500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుకు కావాల్సిన ఎరువులతో పాటు పురుగుమందులను కూడా ప్రభుత్వమే అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కొన్ని గ్రామాలలో ప్రైవేట్ వ్యాపారుల దోపిడి అరికట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని అమ్ముకున్న రైతులకు ఎలాంటి కోతలు విధించకుండా నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమ అయ్యేవిధంగా చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అ ఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు సోమనర్సయ్య, నవీన్, యాకయ్య, రైతులు మురళి, మల్లికార్జున్, అశోక్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## విలువిద్య రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆర్డీఎఫ్ విద్యార్థుల ప్రతిభ

పర్వతగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

రంగారెడ్డి కొల్లూరులో జరిగిన 44వ ఎన్టిపిసి సీనియర్ విలువిద్య రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆర్డీఎఫ్ ఆర్చరి అకాడమీ విద్యార్థులు 8మంది జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. రికర్వ్ విభాగంలో బల్లె గంగరాజు 720/655 పాయింట్లు 1వ స్థానంలో సమునరదాల అఖిల్. 720/640 పాయింట్లుతో 3వ స్థానంలో కోలా అచ్యుత 720/639 పాయింట్లతో 4వ స్థానంలో సాధించారు. అమ్మాయిల విభాగంలో సమ్మాల నాగేశ్వరి 720/618.1వ స్థానంలో వేమునూరి శారద. 720/617వ స్థానంలో పి.విజయలక్ష్మి 720/605 3వ స్థానం సాధించారు. ఇండియన్ రౌండ్ విభాగంలో చీనూరి చరణ్ 720/613 3వ స్థానంలో బి.త్రినాయని 720/569 2వ స్థానం సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్ కోవ్ రేణు, మండల, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపక బృందం వారు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో గోల్ ను చేరుకోవాలి.

ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) డిసెంబర్ 2 :

విద్యార్థులు విద్యార్థిదశనుండే ఆత్మవిశ్వాసాన్ని పెంచుకొని అంచెలంచెలుగా ఎదుగుతూ ఎంచుకున్న గోల్ ను చేరుకోవాలని హనుమకొండ సి.డబ్ల్యూ.సి సభ్యులు, మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్ అన్నారు. ఈరోజు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఒరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంస్థల ఆధ్వర్యంలో జూలైవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన "సంస్కారవికాస శిక్షణ" కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న దామోదర్ మాట్లాడుతూ "ప్రణాళికాబద్ధంగా చదవడం, కష్టపడే మనస్తత్వం విద్యార్థులకు ఎంతో అవసరమని, ఇతరులతో పోల్చుకోకుండా తమనుతాము క్రమంగా మెరుగుపరుచుకుంటూ పోవాలని అన్నారు. "ప్రతి ఒక్కరిలో అద్భుతమైన శక్తియుక్తులుంటాయని వాటిని వెలికి తీయడమే నిజమైన విద్య అని తెలిపిన స్వామి వివేకానందుని బోధనలు ఆదర్శనీయమని అన్నారు. వృద్ధులు, పెద్దలపట్ల గౌరవభావం, సత్ప్రవర్తన, ఉన్నతమైన అలవాట్లు, దేశభక్తి విద్యార్థుల సక్రమమైన ఎదుగుదలకు ఎంతో తోడ్పడతాయని అన్నారు. పరికిపండ్ల వేణు మాట్లాడుతూ "విద్యపట్ల శ్రద్ధాసక్తులు కలిగి ఉండాలని అన్నిరంగాలలో రాణించాలని, క్రమశిక్షణతో ఎదగాలని అన్నారు. అసాంఘిక చర్యలకు, తప్పుడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో తేరాల యుగంధర్, వర్దెల్లి మలహాల్ రావు, రాజమోళి, లక్ష్మినారాయణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. తేరాల యుగంధర్ కార్యదర్శి, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ

## స్థాయి మరిచి విమర్శిస్తే ఊరుకోం

ప్రభాతవార్త సుబేదారి:

కాజీపేట అభివృద్ధిలో వినయ్ అన్న పాత్ర కీలకం ఏనాడు ఉద్యమం చేయని వారు కూడా మాట్లాడుతున్నారు వందలసార్లు గల్లీ నుంచి ఢిల్లీ దాకా అధికారులను కలిశాం పదుల సంఖ్యలో మారిన జీఎంలను కలిశాం కాజీపేట అభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేశాం విశ్వసనీయత లేని వాళ్ళు కూడా రాజకీయాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది రాజకీయ పబ్బం గడుపుకోవడానికి, మెప్పు పొందుకోవడానికి విమర్శిస్తే ఖబడ్దార్ కాజీపేట కేంద్రంగా... కోచ్ ఫ్యాక్టరీ ఉద్యమంలో జరిగిన అఖిల పక్షం ఏ ఉద్యమంలో న్యాయం రాజేందర్ రెడ్డి పాల్గొనలేదు కాజీపేట అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తాం, ఉద్యమిస్తాం... ప్రెస్ మీట్ లో నాయకులు నార్లగిరి రమేష్, డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్, రంజిత్ కుమార్, అర్జున్ నాయకుడు సిరుమల్ల దశరథం, గబ్బెట శ్రీనివాస్, ఎండి అఫ్జల్, కొండ్ర శంకర్, తండమల్ల వేణు, ఎస్కే మహమ్మద్, బరిగెల వినయ్, బైరి ప్రభాకర్, సుంచు రఘురామ్, సదరం మహేష్, మండల సుబ్బు, అయ్యాల దానం, తదితరులు పాల్గొన్నారు

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

### సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) డిమాండ్

కొత్తగూడ డిసెంబర్ 2 ప్రభాత వార్త

: కొనుగోలు కేంద్రాలలో రైతులు ఆరబోసిన వరి ధాన్యం వర్షానికి తడిసిన పంటలను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కమిటీ సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ల్యాదల్ల రాజు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం అకాల వర్షం కురవడంతో అనేక గ్రామాలలోని రైతుల వరి ధాన్యం తడిసి పాడైందని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. వెంటనే ప్రభుత్వం రైతుకు ధైర్యాన్ని ఇచ్చే విధంగా తడిసిన పంటను కూడా కొనుగోలు కేంద్రాలే తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా దొడ్డు ధాన్యానికి కూడా 500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుకు కావాల్సిన ఎరువులతో పాటు పురుగుమందులను కూడా ప్రభుత్వమే అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కొన్ని గ్రామాలలో ప్రైవేట్ వ్యాపారుల దోపిడి అరికట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని అమ్ముకున్న రైతులకు ఎలాంటి కోతలు విధించకుండా నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమ అయ్యేవిధంగా చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు సోమనర్సయ్య, నవీన్, యాకయ్య, రైతులు మురళి, మల్లికార్జున్, అశోక్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు